


న్యూస్-9 ®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 21 | సంచిక : 99 వెల : 4 గురువారం 09 ఏప్రిల్ 2026 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

## 40 రోజుల యుద్ధంతో ఏం సాధించారు

### - కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా



**శ్రీనగర్,ఏప్రిల్ 8 :** ఇరాన్‌పై 40 రోజుల యుద్ధంతో అమెరికా ఏమి సాధించిందని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు. హార్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు సిద్ధంగా ఉండాలనే షరతుపై మధ్యప్రాచ్యంలో రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే. కాల్పుల విరమణలో భాగంగా వ్యూహాత్మక హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచారన్న మీడియా నివేదికలపై బుధవారం ఆయన స్పందించారు. యుద్ధ ప్రారంభం కావడానికి ముందే ఆ మార్గం 'తెరిచి వుండటంతో పాటు స్వేచ్ఛగా అందుబాటులో' ఉందని అన్నారు. ఈ 39 రోజుల యుద్ధం అమెరికా ఏమి సాధించిందని ఎక్స్‌లో పేర్కొన్నారు. 'అన్యాయమైన యుద్ధం' అని హ్యాష్ టాగ్ పోస్ట్ చేశారు.

# ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....

**ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి...**

**అవసరమైన సహకారం మేం అందిస్తాం...**

**సిఎస్ఆర్ నిధులపై కంపెనీల ప్రతినిధులతో రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించు కుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని మిగతా2లో...



## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ**

**రూ.41,533.81 కోట్లు కేటాయింపు**


**జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 8 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బ్జడెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్

మిగతా2లో...

### రెండు వారాల పాటు కాల్పుల

## విరమణ: డోనాల్డ్ ట్రంప్



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌పై అర్ధరాత్రి జరగాల్సిన దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోషల్‌మీడియా వేదికగా ప్రకటించారు. రెండు వారాల పాటు కాల్పుల విరమణ అమల్లో ఉంటుందని తెలిపారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైన్యాధ్యక్షుడు ఆసిమ్ మునీర్‌తో చర్చల అనంతరం ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌పై ఈ రాత్రి జరగాల్సిన దాడులను నిలిపివేయాలని వారు చేసిన ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా చెప్పారు. హార్ముజ్ జలసంధిని తక్షణమే తెరవాలన్న షరతుకు లోబడి రెండు వారాల గడువు ఇచ్చేందుకు, కాల్పుల విరమణకు అంగీకరించానని ట్రంప్ తెలిపారు. ఇరాన్ నుంచి 10 సూత్రాలతో ఒక ప్రతిపాదన అందిందని.. దానిపై సానుకూలంగా చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఉన్న వివాదాస్పద అంశాల్లో చాలా వాటిపై రెండు దేశాల మధ్య అంగీకారం కుదిరిందని తెలిపారు. ఈ రెండు వారాల వ్యవధిలో తుది ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## సిఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ

**- సిఎంతో భేటీ అయిన టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్**

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనా హైకమిషనర్ క్వాసి ఒబిరి-డాన్సో మర్యాదపూర్వకంగా కలిసిన రిపబ్లిక్ ఆఫ్ మిగతా2లో...

## యధాతథంగా కీలక వడ్డీరేట్లు

### - ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా



**ముంబై,ఏప్రిల్ 8 :** కీలక వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా రెండోసారి కూడా యధాతథంగా ఉంచింది. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తాజాగా వెల్లడించారు. ఈసారి కూడా రెపో రెటులో ఎలాంటి మార్పూ లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నామని ప్రకటించారు. దేశ ఆర్థిక వృద్ధిపై ఆశావహ అంచనాలు వెల్లడించిన ఆర్బీఐ గవర్నర్, అంతర్జాతీయ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్బీఐ రెపో రేట్లను ఆర్బీఐ యధాతథంగా ఉంచడం వరుసగా ఇది రెండోసారి. గత ఫిబ్రవరిలో మిగతా2లో...

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

**విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం**

**తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు**



2లో

## కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు



**సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా?**

**మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ**

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్స్ పాడయ్యే మిగతా2లో...

### తెలంగాణలో మరో రెండు

## ఎయిర్‌పోర్టులు

**వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు త్వరలో శంకుస్థాపన**

**వెల్లడించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

మిగతా2లో...

## ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఎటిఎం

**ఢిల్లీకి గులంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం**

**కొత్త పార్టీతో సామాన్యులకు అండగా నిలుస్తాం**

**కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం**

**ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది**

**జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు**



2లో



2లో

## మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని...

**వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం**

**నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూములపై నిందలు**

**హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలా**

**మండిపడ్డ మంత్రి పొంగులేటి**

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక news9telangana@gmail.com www.news9-india.com

www.news9-india.com news9.india News9India_ news9telugudaily

# ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....

(మొదటి పేజీ తరువాయి)

అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్య దర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. తీర్పును వాయిదా వేసింది. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం కోరింది.చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

# ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఏటీఎం

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

## మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని...

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత ఫోకస్

**ప్రధాని మోడీ ఏం ఆలోచిస్తారో ఎవ్వరికీ తెలియదు**

**నితిన్ నబీని అధ్యక్షుడిని చేస్తారని ఎవ్వరూ ఊహించలేదు**

**మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు. బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు.

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. ÷రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ గ్గి÷నైర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

# సిఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఘనా హైకమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా హైదరాబాద్ కు వచ్చిన క్వాసి ఒబిరి-డాన్ సిఎంను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఘనా, తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించిన హైకమిషనర్. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని కోరిన హైకమిషనర్. ానుకూలంగా స్పందించిన సీఎం రేవంత ఆయనకు శాలువాతో సన్మానించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారతదేశంలో ఎఫ్-130ఏ సూపర్ హెర్క్యులస్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేయనున్న లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ. అంతర్జాతీయ అవసరాల కోసం భారతదేశంలోని టిఎఎస్ఎల్ లో ఈ-16 వింగ్స్ ను ఉత్పత్తి చేసేందుకు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నట్లు ఈ సందర్భంగా టిమ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# యధాతథంగా కీలక వడ్డీరేట్లు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన సమీక్షలో కూడా వడ్డీ రేట్లలో ఆర్బీఐ ఎలాంటి మార్పులూ చేయలేదు. కాగా, అంతర్జాతీయ పరిస్థితులపై ఆర్బీఐ గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పలు సవాళ్లు ఎదురవుతున్నాయని, వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.9 శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరల్లో పెరుగుదల ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపించవచ్చని ఆర్బీఐ గవర్నర్ అభిప్రాయ పడ్డారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉండొచ్చన్నారు. అలాగే ఏప్రిల్ 3వ తేదీ నాటికి భారత ఫారెక్స్ నిల్వలు 696.1 బిలియన్ డాలర్లు అని పేర్కొన్నారు. మరోవైపు దేశీయ వినియోగం బలంగా ఉందని, పెట్టుబడులు పెరుగుతున్నాయని తెలిపారు.

# తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

(మొదటి పేజీ తరువాయి)

ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించు కోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు. రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. 17న అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోను న్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారం భం కానుందంటూ తీపి కబురు చెప్పారు. సుమారు 430 ఎకరాలుంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఇదే విషయంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉందని.. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి చర్చించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

# కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు


(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు. భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్ కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని తెలిపారు. మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు.

# దంచికొడుతున్న ఎండలు

**• 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా.. • ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 41.6**

**• హైదరాబాద్ వాతావరణ కేంద్రం**




**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో జనం బయటకు రావాలనే జంకుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. రెండు ఆవర్తన ద్రోణుల ప్రభావంతో వచ్చే వారంపాటు పొడి వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నది. బుధవారం రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు

# అవగాహన సదస్సులో సీఐ శ్రీనివాస్ పిల్లలకు మార్గదర్శకత్వం





**సిరిసిల్ల ప్రతినిధి.** మహిళా సంగం సాయి నగర్‌లో సోషల్ మీడియా, వాట్సాప్ రీల్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, గంజాయి వంటి చెడు అలవాట్ల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సిరిసిల్ల సీఐ శ్రీనివాస్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడిన సీఐ శ్రీనివాస్, పిల్లలు చెడు అలవాట్లకు బానిసలుగా మారకూడదని, మంచి మార్గంలో నడవాలని సూచించారు. సోషల్ మీడియా, రీల్స్ అధికంగా చూడటం, ఆల్కహాల్‌తో వాహనాలు నడపడం, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. ఇవి ఆరోగ్యానికి, భవిష్యత్తుకు తీవ్ర నష్టాలు కలిగిస్తాయని హెచ్చరించారు.

పిల్లల పైన తల్లిదండ్రులు మరింత శ్రద్ధ పెట్టాలని, వారిని సరైన మార్గంలో నడిపించాలని సీఐ గారు కోరారు. కాలనీవాసులు, పిల్లలు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సదస్సు విజయవంతమై ముగిసింది. కార్యక్రమంలో మహిళలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు నిందితులకు జైలు శిక్ష

**బాన్సువాడ ప్రతినిధి.**

డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన ఇద్దరు వ్యక్తులకు రెండో తరగతి మెజిస్ట్రేట్ పి. గోపాల్ మూడు రోజుల పాటు జైలు శిక్ష విధించారు. ఒక్కరికీ 2,000 రూపాయల జరిమానా కూడా విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారూ.

# ఐటీ భవనాలకు పోటీగా 'చెత్త కొండలు' - కంపుకొడుతున్న హైటెక్ సిటీ



**హైదరాబాద్ :** అంతర్జాతీయ ఐటీ దిగ్గజాలకు నిలయంగా ప్రపంచ పటంలో హైదరాబాద్?కు గుర్తింపు తెచ్చింది హైటెక్? సిటీ. ఇక్కడ ఎత్తైన బిల్డింగ్?లే ఉంటాయని అందరూ అనుకుంటారు. ఆ మాట నిజమైనప్పటికీ ప్రస్తుతం అదే ప్రాంతంలో ఐటీ భవనాలకు పోటీగా 'చెత్త కొండలు' వెలుస్తున్నాయి. ఈ విధంగా కొన్ని ఏళ్ల తరబడి సాగుతుండటంతో గుట్టలుగా పేరుకుపోయాయి. ఇప్పుడివి అధికారులకు సవాలుగా, స్థానికులకు శాపంగా మారాయి.

అక్రమార్కుల ఆగడాలు : ఐటీ సంస్థల మధ్య ఈ స్థాయిలో చెత్త పేరుకుపోవటంతో అటువైపుగా వెళ్లే పర్యాటకులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు, అక్రమార్కులు రాత్రికి రాత్రే వ్యర్థాలను అక్కడ కుమ్మరిస్తున్నారు. మాదాపూర్? ప్రాంతంలో ఖాళీ పరిసరాలు దొరికాయంటే చాలు అక్రమ డంపింగ్?కు పాల్పడుతున్నారు. ఆ ప్రాంతంలో ఎప్పుడూ నిర్మాణాలు జరుగుతుండటం వల్ల నిర్మాణ రంగ వ్యర్థాలతో పాటు ప్లాస్టిక్? వస్తువులు సైతం అధికమొత్తంలో పోగవుతున్నాయి. ఇవి చిన్న కొండలను తలపిస్తున్నాయి.

సమస్యలు ఎదుర్కొంటున్న స్థానికులు : మొదట్లో చిన్న కుప్పలుగా ఉన్న చెత్త రాను రాను గుట్టలుగా తయారైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటివల్ల పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయని వాపోతున్నారు. ఈ విషయంపై గత కొన్నేళ్లుగా జీహెచ్?ఎమ్?సీ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు ఫలితం లేకుండా పోయిందంటున్నారు. "తొలగిస్తాం" అనే హామీలు కాగితాలకే పరిమితమవుతున్నాయి తప్ప, క్షేత్రస్థాయిలో చర్యలు శూన్యమని స్థానికులు వాపోతున్నారు. మొదట్లోనే ఫిర్యాదు చేసినప్పుడు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదు. ఇప్పుడు ఆ చెత్తను తొలగించడం అధికారుల వల్ల కూడా కావడం లేదన్నారు.

"ఐదు సంవత్సరాల క్రితం ఇక్కడ కంపెనీని ప్రారంభించాను. గత 2,3 సంవత్సరాలుగా ఇక్కడ చెత్త సమస్య ఎదురౌతోంది. మా బిల్డింగ్ అడ్రస్ గార్బేజ్ డంప్ చేసే బిల్డింగ్‌గా మారిపోయింది. 5 సంవత్సరాల నుంచి ఈ రోడ్డును సొంత డబ్బులతో మొత్తం నేనే క్లీన్‌చేస్తున్నాను. ఎందుకంటే ఇక్కడ నా బిల్డింగ్? ఉంది. ఇక్కడ జరిగే నిర్మాణాల నుంచి పెద్ద పెద్ద రాళ్లను తెచ్చి దీంట్లోనే వేస్తుంటారు. మూడు, నాలుగు సార్లు పోలీస్ కంప్లైంట్ ఇచ్చాను. జీహెచ్?ఎంసీకి వెళ్లి కూడా కంప్లైంట్? చేశాను" – రవి, స్థానికుడుపర్యావరణవేత్తల హెచ్చరికలు : కొన్నేళ్లుగా భారీగా వ్యర్థాలు పేరుకుపోవటంతో ఇప్పుడు వాటిని తరలించటానికి భారీ యంత్రాలు, ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుందని అధికారులు కూడా తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తొలగించాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు. ఒకవేళ తొలగించకపోతే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినే ప్రమాదం ఉందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు."ఇక్కడ దగ్గర్లోనే నా ఆఫీస్ ఉంది. ఒకప్పుడు బిల్డింగ్‌లు చూసుకుంటూ చాలా బాగుండేది. ఎందుకంటే ఈ ఐటీ కంపెనీస్ మధ్యలో నాకు ఓ కంపెనీ ఉందని. మా ఆఫీస్ పక్కన చిన్న ప్లేస్ ఉండే దాంట్లో చిన్న చిన్నగా చెత్త వేస్తూ ఇప్పుడు పెద్ద కొండను తయారుచేశారు. హైదరాబాద్? ఐటీ అంటే హైటెక్‌సిటీనే గుర్తుకు వస్తుంది. కానీ ఇది ఇలాగే కొనసాగితే అది ఉండదు ఇంకా. ఐటీ హబ్?గా పేరొందిన హైదరాబాద్?కు బయటి దేశాల నుంచి వస్తుంటారు. వాళ్లంతా ఇవి చూస్తే నవ్వుకుంటారు. దీనిపై ప్రభుత్వం, జీహెచ్?ఎంసీ వెంటనే చర్యలు చేపట్టాలి" – విష్ణు నందన్, స్థానికుడు

# రామగుండం రైల్వే స్టేషన్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు






**పెద్దపల్లి/గోదావరిఖని, ఏప్రిల్ 8, న్యూస్ 9 :** నేరాల నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా మరియు వినియోగం అరికట్టేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఆదేశాల మేరకు రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ సంధ్యారాణి ఆధ్వర్యంలో బుధవారం రామగుండం రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన తనిఖీలలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పాల్గొన్నారు. యువత మరియు ప్రజల ఆరోగ్యానికి, ప్రాణాలకు హాని కలిగించే గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా రైల్వే స్టేషన్‌లో స్థానిక పోలీసులు, నార్కోటిక్ ట్రైనింగ్ స్నిఫర్ డాగ్, స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ సర్వీస్ కేంద్రాలు, మహారాష్ట్ర వైపు నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయాణించే రైల్వే బోగీలు, అనుమానాస్పదంగా కనిపించే ప్రతి పార్సిల్, రవాణా బ్యాగులు, ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశారు. గంజాయి, డ్రగ్స్ మరియు ప్రభుత్వం నిషేధించిన ఉత్పత్తుల రవాణాను అరికట్టే క్రమంలో రామగుండం రైల్వే స్టేషన్‌లలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు, గంజాయి పంటల సాగు చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే విక్రయదారులపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేసి,వారిపై నిరంతర నిఘా ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాకు మహారాష్ట్ర మరియు ఇతర ప్రాంతాల నుంచి రైల్వే మార్గం ద్వారా గంజాయి రవాణా జరిగే అవకాశం ఉన్నందున విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నట్లు ఏసీపీ రమేష్ తెలిపారు. ఈ తనిఖీలలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ రమేష్, అంతర్గం ఎస్ఐ వెంకట స్వామి, ఎన్టీపీసీ ఎస్ఐ లచ్చన్న,సర్కిల్ పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లు రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తాం : ఐఎఫ్టీయు నాయకులు ఐ.కృష్ణ, ఈ.నరేష్






**పెద్దపల్లి/గోదావరిఖని, ఏప్రిల్ 8, న్యూస్ 9 :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దుచేసే వరకు పోరాటం కొనసాగిస్తామని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయు) జాతీయ కమిటీ పిలుపు మేరకు 2వ గని వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి లేబర్ కోడుల రద్దు అయ్యే వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద ఐఎఫ్టీయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన తెలుపుతూ నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని నిరంతరం పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ లు మాట్లాడుతూ 1929 ఏప్రిల్ 8న బ్రిటిష్ పార్లమెంటులో షహిద్ భగత్ సింగ్,బటుకేశ్వర్ దత్తులు పొగబాంబు లు వేశారని, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దేశంలో కార్మిక పోరాటాలను,ప్రజా పోరాటాలను అణిచివేసేందుకు నిర్బంధ చట్టాలను ప్రవేశపెట్టిన సందర్భంగా బాంబులను వారు విసిరారని వివరించారు. పిడికెడు మంది కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం, పెట్టుబడిదారుల సంపద పెంపు కోసం 50 కోట్ల మంది కార్మికుల రక్త మాంసాలను దోచి పెట్టేందుకు నాలుగు లేబర్ కోడుల ను రూపొందించారని దాని స్థానంలో కార్మిక వర్గం పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేశారన్నారు. కార్మిక వర్గానికి అత్యంత ప్రమాదకరమైన దుర్మార్గపు మోడీ లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా లేబర్ కోడ్ల రద్దు కోసం నిరంతరం పోరాడుతామని శబదం ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు నాయకులు శ్రేణులు బి అశోక్, రామకృష్ణ, రాజేశం, దుర్గయ్య, మొండయ్య, ప్రసాద్, శేఖర్, ఎల్లయ్య, యూసుఫ్, రవికుమార్, రాజనర్స్, పోశం, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్






**పెద్దపల్లి/గోదావరిఖని, ఏప్రిల్8, న్యూస్ 9 :** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవనాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మరియు అత్యాధునిక వైద్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ఈ క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణం ఒక ముఖ్యమైన అడుగు అని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడంలో క్రిటికల్ కేర్ సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని, గోదావరిఖని మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఇప్పటివరకు ఎదురైన వైద్య సమస్యలకు ఈ ఆసుపత్రి సమర్థవంతమైన పరిష్కారంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులు, సిబ్బంది ద్వారా రోగులకు వేగవంతమైన మరియు మెరుగైన చికిత్స అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్, మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు, జిల్లా వైద్య ఆరోగ్య, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎన్‌కే కళాశాలలో మహనీయుల జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం.







**బాన్సువాడ ప్రతినిధి**

బాన్సువాడ మండల శివారులో గల ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ , పీజీ కళాశాలలో మహనీయుల జయంతి సందర్భంగా మెరా యువభారత్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బాన్సువాడ ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.కార్యక్రమానికి శుభారంభంగా కళాశాల ప్రిన్సిపల్ డా. ఐ. గంగాధర్ చేతుల మీదుగా బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిబాఫూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మహనీయులు దేశం కోసం చేసిన సేవలను గుర్తుచేసుకుని, వారి ఆశయాలను కొనసాగించే దృఢ సంకల్పంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ తెలిపారు. "నేటి తరం యువత సామాజిక సేవ వైపు అడుగులు వేయాలి. రక్తదానం అంటే ప్రాణాలకు దానం చేయడమే" అని పిలుపు ఇచ్చారు.

వయసుతో సంబంధం లేకుండా ప్రిన్సిపల్ డా. ఐ. గంగాధర్ తొలిగా రక్తదానం చేశారు. ఈ శిబిరంలో 35 మంది యువకులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని రక్తాన్ని దానం చేశారు.జిల్లా ఎస్సీ-ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ, "బాబాసాహెబ్ అంబేద్కర్ ఉన్నత విద్యాభ్యాసం చేసి ప్రపంచంలోనే అత్యంత లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రచించారు. ఎందరో అభాగ్యుల జీవితాలను మార్చారు. ఎస్ఆర్ఎన్‌కే విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకుని ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఇలా రక్తదానం చేస్తే ఎందరో రోగుల ప్రాణాలు కాపాడవుతారు. నేను దాదాపు 25 సార్లు రక్తదానం చేశాను" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో బాన్సువాడ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు రఘు, ఆనంద్, శ్రీకాంత్, కళాశాల ఎన్‌సిసి అధికారులు కృష్ణ, ముస్తఫా, విటల్ రఫీ, వినయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హైడ్రా మరో భారీ ఆపరేషన్.. రూ.1200 కోట్ల విలువైన భూములను రక్షించిన అధికారులు




**హైదరాబాద్ :** నగరంలో నాలాలు, చెరువులు, పార్కులు సహా ప్రభుత్వ భూములను కబ్జాకోరల నుంచి విడిపించేందుకు హైడ్రా అధికారులు వరుసగా ఆపరేషన్లు చేపడుతూనే ఉన్నారు. ఆక్రమణల్లో ఏర్పాటు చేసిన గుడిసెల నుంచి మొదలుకుని భారీ నిర్మాణాలను కూడా బుల్డోజర్లతో కూల్చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన కబ్జాదారుల భరతం పడుతున్న హైడ్రా అధికారులు.. ఆక్రమణలు చేయాలంటేనే భయపడేలా చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో తాజాగా హైడ్రా అధికారులు భారీ ఆపరేషన్ చేపట్టి.. 8 ఎకరాలకు పైగా భూమిని ఆక్రమణల చెర నుంచి కాపాడారు. ఈ స్థలం విలువ బహిరంగ మార్కెట్‌లో ఏకంగా రూ.1200 కోట్ల విలువ ఉంటుందని తెలిపారు.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని ఖానామెట్ గ్రామంలో ఉన్న భూమిని హైడ్రా అధికారులు కాపాడారు. సర్వే నంబర్ 55లో ఉన్న 8 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని మంగళవారం భారీ ఆపరేషన్ చేపట్టి.. హైడ్రా స్వాధీనం చేసుకుంది. ఐటీ హబ్‌కి అతి దగ్గరలో ఉన్న ఈ భూమిని.. కొందరు బడా రియల్ ఎస్టేట్ సంస్థలు ఆక్రమించుకున్నట్లు గుర్తించారు. పలు నిర్మాణ సంస్థలు ఆక్రమించిన 4.20 ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు.. కొలను మాధవరెడ్డి కుమార్తె సబితకు చెందిన 4 ఎకరాల భూమిని కూడా హైడ్రా అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు.ఇక ఈ స్థలాల్లో తాత్కాలికంగా వేసిన షెడ్లను హైడ్రా అధికారులు బుల్డోజర్లతో తొలగించారు. అదే సమయంలో ప్రభుత్వానికి చెందిన స్థలంలో ఏర్పాటు చేసిన ఆర్‌సీసీ ప్లాంట్‌ను.. వాసవి నిర్మాణ సంస్థ స్వయంగా తీసేసింది. అంతేకాకుండా తమ సంస్థ నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లను కూడా హైడ్రా అధికారులు తొలగించారు.ఆ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 8.20 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణలను తొలగించి బోర్డులు ఏర్పాటు చేసినట్లు హైడ్రా అధికారులు వెల్లడించారు. ఒక్క మంగళవారం రోజున హైడ్రా రక్షించిన భూముల మార్కెట్ విలువ రూ. 1200ల కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. గతంలో కూడా అదే ప్రాంతంలో ఉన్న ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. సర్వే నంబరు 53లోని మొండికుంట ఆక్రమణలు.. సర్వే నంబరు 55లోని 11 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా హైడ్రా స్వాధీనం చేసుకుంది.మరోవైపు.. ఖానామెట్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 55లో ఉన్న భూమి అసైన్డ్ ల్యాండ్ అని.. అది నిషేధిత జాబితాలో ఇప్పటికే రంగారెడ్డి కలెక్టర్ ఉంచారు. కానీ ఆ భూమి తమదే అని మీనాక్షి రియల్ ఎస్టేట్ సంస్థ క్లెయిమ్ చేస్తోంది. అందులో వాసవి నిర్మాణ సంస్థ ఆర్‌సీసీ ప్లాంటు ఏర్పాటు చేయడంతో పాటు.. కార్మికులకు షెడ్లను కూడా నిర్మించింది. ఈ క్రమంలోనే 4.20 ఎకరాల భూమిని పెద్ద పెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీలు తమ ఆక్రమణలో ఉంచుకున్నాయి.వీటికి తోడు ఇదే సర్వే నంబరులో ఉన్న మరో 4 ఎకరాల భూమిని కొలను సబిత తనదే అంటూ పేర్కొంటున్నారు. ఆ భూములకు కాపలాగా బౌన్సర్లను కూడా ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఆ భూములపై ఫిర్యాదు అందడంతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో క్షేత్ర స్థాయిలో ఆయా శాఖల అధికారులతో కలిసి విచారణ జరిపి.. అది ప్రభుత్వ భూమే అని తేల్చి మంగళవారం స్వాధీనం చేసుకున్నారు.

## రైతుల హక్కులకు భంగం వాటిల్లితే సహించబోం.. హైడ్రాకు మంద కృష్ణ మాదిగ వార్నింగ్



**సంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 8 :** హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. (బుధవారం) అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. ఐలాపూర్‌లోని సర్వే నంబర్ -1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయభ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించబోమని హెచ్చరించారు.ఏదైనా కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దృష్టి పెడితే ఏ సమస్య ఉండదని తెలిపారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా, అతిక్రమిస్తుందా అనే అంశంపై ఒకసారి ముఖ్యమంత్రి పరిశీలించాలని అన్నారు. హైడ్రా పరిధిలో ఉన్న భూ వివాదాలు పరిష్కారానికి ప్రత్యేక కోర్టు అవసరం ఉందని చెప్పుకొచ్చారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్



**హైదరాబాద్, ఏప్రిల్ 08:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు.వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయ పడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుం టున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు.బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకో వచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై హైకోర్టులో విచారణ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై ఈనెల 22న తుది తీర్పు






**హైదరాబాద్ :** కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన.. ప్రపంచంలోనే అతిపె ద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అవినీతిపై విచారణ జరుప ్రతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు సంబంధి ంచి దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు .. తీర్పును వాయిదా వేసింది. ఈనెల 22వ తేదీన తుది తీర్పును వెలువరించనున్నట్లు తెలిపింది. దీంతో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ వీడలేదు. ఈ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు బుధవారం తీర్పును వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం.. వాటి నిర్వహణలో జరిగిన అవకతవకలు జరిగాయని పేర్కొన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. విచారణ జరిపేందుకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఒక కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే ఆ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో బీఆర్ఎస్ నేతలు పిటిషన్లు దాఖలు చేయగా.. వాటిపై నేటితో వాదనలు ముగిశాయి. ఈ క్రమంలోనే ఈ నెల 22వ తేదీన తుది తీర్పు వెలువరించనున్నట్లు హైకోర్టు తేల్చి చెప్పింది.2024 మార్చి 14వ తేదీన జీవో నంబర్ 6ను జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపేందుకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. మాజీ మంత్రి హరీష్ రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ అధికారి ఎస్.కె. జోషి సహా పలువురు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు.జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ ప్రక్రియలో రూల్స్‌ను ఉల్లంఘించారం టూ పిటిషనర్లు వ్యాఖ్యానించారు. తమపై అభియోగాలు మోపే ముందు.. తమ వైపు నుంచి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వాదనలను పరిగణనలోకి తీసుకోలేదని వారు ఆరోపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ.. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా సాగుతోందని హైకోర్టుకు తెలిపారు.అయితే తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం.. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే తన రిపోర్టును తయారు చేసిందని సర్కార్ హైకోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లకు నోటీసులు ఇచ్చి.. అందుకే కమిషన్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం.. అటు ప్రభుత్వం తరఫు వాదనలు, ఇటు పిటిషనర్ల తరఫు వాదనలను సుదీర్ఘంగా విన్న అనంతరం.. ఇవాళ ఇవ్వాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. దీంతో ఈనెల 22వ తేదీన ఏం తీర్పు రానుంది అనేది రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. హైకోర్టు ఇచ్చే తీర్పు ఆధారంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతుందా లేదా అనే దానిపై ఉత్కంఠ వీడనుంది.

# కొత్త బస్సు రూ.1.3 కోట్లు - పాత బస్సుకు రూ.1.5 కోట్లు! - అసలు 'ఈ-కిట్' టెండర్లు ఎవరి కోసం




**హైదరాబాద్ :** కాలుష్య నియంత్రణలో భాగంగా 240 డీజిల్ బస్సులను ఈ-వాహనాలుగా మార్చేందుకు పిలిచిన టెండర్లలో ఆర్టీసీ తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. రెండు కంపెనీలే సాంకేతికంగా అర్హత సాధించాయి. అయినప్పటికీ మళ్లీ రీ-టెండర్లకు వెళ్లకుడా అధికారులు వాటితోనే ముందుకెళ్లడం గమనార్హం. అయితే సాధారణంగా ఎల్?-1 గుత్తేదారుకే టెండరు కేటాయించడం ఆనవాయితీ కాగా, ఆర్టీసీ మాత్రం ఎల్-1కు 200, ఎల్-2కు 40 బస్సులను కేటాయించింది.ఎలక్ట్రిక్‌గా మార్చేందుకు ఒక్కో బస్సుకు రూ.కోటిన్నరా: హైదరాబాద్, పుణేకు చెందిన రెండు ప్రైవేటు సంస్థలు ఈ ఎలక్ట్రిక్? కిట్లు అమర్చి, నిర్వహణ చేపట్టనున్నాయి. డీజిల్ బస్సును ఎలక్ట్రిక్?గా మార్చేందుకు ఆయా సంస్థలు ఒక్కో కిట్?కు రూ.65-70 లక్షలు కోట్? చేసినట్లు సమాచారం. ఈ మొత్తాన్ని 7 సంవత్సరాల పాటు ఈఎంఐల రూపంలో ఆర్టీసీ చెల్లించనుంది. దీనికి అసలు, వడ్డీ కలిపి ఒక్కో బస్సుకు రూ.1.5 కోట్లు చెల్లించనున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో పాత బస్సులకు అంత భారీ ఖర్చు పెట్టనుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ విధానంలో బస్సు ఛాసిస్‌లో డీజిల్ ట్యాంకు తీసి, రెట్రోఫిట్మెంట్‌లో ఐదారు బ్యాటరీలు బిగించాలి. వీటి బరువు, ఇతర పరికరాలు కలిపి 2 వేల కిలోల పైనే ఉంటుంది. ఇంత అదనపు బరువును ఛాసిస్? మోయడం కష్టమని, దీర్ఘకాలంలో విరిగే అవకాశం ఉంటుందని ఇంజినీరింగ్? నిపుణులు చెబుతున్నారు.రూ.1.26 కోట్ల అదనపు ఆదాయం : ప్రస్తుత విధానంలో బస్? బాడీ పాతదే ఉంటుంది. కానీ సాధారణంగా ప్రయాణికులు కొత్త బస్సుల్ని ఎక్కేందుకు ఇష్టపడతారు. కొత్త బస్సుకు కి.మీ.కి అదనంగా రూ.20 వరకు ఆదాయం వస్తుందని ఆర్టీసీ అధ్యయనాల్లోనూ తేలింది. అంటే ఒక కొత్త బస్సుకు రోజుకు రూ.5 వేల నుంచి రూ.6 వేల చొప్పున లెక్కిస్తే ఏడేళ్లకు రూ.1.26 కోట్ల అదనపు ఆదాయం వస్తుంది. పాత బస్సుల ఎలక్ట్రిక్ కిట్ల కోసం ప్రైవేటు సంస్థలకు చెల్లించే మొత్తంతో 400కి పైగా కొత్త డీజిల్ బస్సులను కొనుగోలు చేయవచ్చు.వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌అయితే : కొత్త ఆర్డినరీ డీజిల్ బస్సు రూ.34 లక్షల నుంచి రూ.38 లక్షరోజుకు రూ.5 వేల నుంచి రూ.6 ల్లో వస్తుంది. ఆరేడేళ్ల పాత డీజిల్ బస్సులను గ్రేటర్‌హైదరా బాద్‌లో మరో ఆరేడేళ్ల వరకు నడపవచ్చు. కాలుష్య కోణంలో డీజిల్?వి తీసేసి, ఎలక్ట్రిక్? బస్సులే నడపాలనుకుంటే ఒక్కో కొత్త బస్సు సుమారు రూ.1.3 కోట్లకు వస్తుంది. కేంద్రం ఇచ్చే వయబిలిటీ గ్యాప్? ఫండింగ్‌ను పరిగణనలోకి తీసుకుంటే ఈ మొత్తం సుమారు రూ. కోటి మాత్రమే. డీజిల్ దాని స్థానంలో కొత్త ఎలక్ట్రిక్? బస్సును నడిపితే ఏడాదికే రూ. కోటి ఆదాయం అదనంగా వస్తుంది."ఒకే సంస్థ ఆధిపత్యం ఉండొద్దనే ఎల్-1తో పాటు ఎల్?-2కూ పనులు కేటాయించాము. కానీ ఆ బస్సుల సంఖ్య తక్కువే ఉంది. పాత డీజిల్ బస్సుల్ని రెట్రో ఫిట్ చేసి ఎలక్ట్రిక్‌గా మార్చడం వల్ల ఆర్థికంగా లాభమే. ఏడేళ్లలో ఆ సంస్థలకు చెల్లించే మొత్తం ఒక్కో బస్సుకు రూ.కోటిన్నర వరకు అవుతున్నా, కి.మీ వారీగా చూస్తే ఒక్కో కి.మీ.కి దాదాపు రూ.24 చెల్లిస్తాం. పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి ఈవీలను ఎంపిక చేసుకోవడం ఇంధన ఆధారిత కాలుష్యం గణనీయంగా తగ్గి జాతీయ వాయుశుద్ధి కార్యక్రమం లక్ష్యాలు నెరవేరే అవకాశం ఉంది.

## మాచారెడ్డి అటవీ ప్రాంతంలో పెద్దపులి కలకలం



**నిజామాబాద్:** కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల మధ్య పెద్దపులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. మాచారెడ్డి అటవీ ప్రాంతంలో పులి ఉందన్న సమాచారం స్థానిక గ్రామాల ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. కొన్ని రోజులుగా దోమకొండ, బిక్కనూర్, మాచారెడ్డిలో పులి సంచరిస్తోంది. గేదెలు, ఆవులను మేపేందుకు పశువుల కాపరులు వెళ్లగా.. ఆయా ప్రాంతాల్లో పశువులపై పెద్దపులి ఒక్కసారిగా దాడి చేస్తోంది. ఆహారం కోసం వాటిని చంపేస్తోంది. భయంతో పరుగులు తీసిన పశువుల కాపరులు.. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అధికారులు మాచారెడ్డి అటవీ ప్రాంతాన్ని జల్లెడపడుతున్నారు. పులి కోసం ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. నిరంతర నిఘా పెట్టి దాన్ని పట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కెమెరాలకు చిక్కితే అనంతరం బోను ద్వారా దాన్ని బంధిస్తామని చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఎవరూ భయపడవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు అధికారులు. ఒంటరిగా తిరగవద్దని హెచ్చరించారు. వ్యవసాయ పనులకు వెళ్లాల్సి వస్తే గుంపులుగా వెళ్లాలని తెలిపారు. పులిని పట్టుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నామని సమీప గ్రామల ప్రజలు సహకరించాలని కోరారు.

# హైడ్రా చర్యలు భేష్.. మాకు ఇలాంటి వ్యవస్థ కావాలి




**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చెరువుల పునరుద్ధరణ, కుంటలు, నాలాల పరిరక్షణ, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా హైడ్రా తీసుకుంటున్న చర్యలు భేష్ అని చెన్నై మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ పేర్కొంది. ఒక వైపు సముద్రం, మరో వైపు కిక్కిరిసిన నివాసాలు, వర్షకాలం వరదలు చెన్నైకి సర్వసాధారణంగా మారాయని.. హైడ్రా లాంటి వ్యవస్థ చెన్నై సిటీకి కూడా అవసరమని అన్నారు. వివిధ శాఖలకు చెందిన విభాగాలను ఒకే గొడుగుకిందకు తీసుకువచ్చి ఆయా శాఖలతో సమన్వయంతో హైడ్రా పనిచేసి అనతి కాలంలోనే మంచి ఫలితాలను సాధించిందని కొనియాడింది. -హైడ్రా కార్యకలాపాలపై అధ్యయనం చేసిన చెన్నై బృందం.. సీఎండీఏ దేశంలోనే అతి పురాతనమైన ఏజెన్సీ అని పేర్కొంది. హైడ్రా లాంటి వ్యవస్థ ఎలా ఉపయో గపడుతుందో పరిశీలించడానికి హైదరాబాద్ వచ్చినట్టు సీఎండీఏ ప్రతినిధి బృందానికి నేతృత్వం వహించిన సీఎండీఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్ సాఖమూరి తెలిపారు.చెరువులు, నాలాలు, పార్కుల ఆక్రమణలు తొలగించడంతో పాటు ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల పరిరక్షణ సాధారణ విషయం కాదని అన్నారు. ఏడాదిన్నర కాలంలోనే 1166 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడడం సామాన్యమైన విషయం కాదన్నారు. వరదల కట్టడితో పాటు.. భూగర్భ జలాలను పెంచి వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణలో చెరువుల పునరుద్ధరణ ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆ దిశగా హైడ్రా చర్యలు అనుసరణీయంగా ఉన్నాయని పేర్కొన్నారు. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులతో పాటు ఆయా శాఖల సమన్వయం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హైడ్రా పునరుద్ధరించిన చెరువులతో పాటు.. వర్షాకాలంలో నాలాల పూడిక తీత కార్యక్రమం, మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌ల పనితీరుకు సంబంధించి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అమీర్‌పేటలో పూడుకుపోయిన నాలాలను పునరుద్ధరించటం, సికింద్రాబా ద్‌లోని ప్యాట్నీ నాలా విస్తరణతో వరదలను ఆయా ప్రాంతాల్లో నివారించామో వీడియో లతో చూపించారు.

## గోవుల అక్రమ రవాణా.. అడ్డుకున్న వ్యక్తిపై కత్తులతో దాడి



**హైదరాబాద్, ఏప్రిల్ 8:** గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంద మల్లమ్మ చౌరస్తా వద్ద ఈ సంఘటన జరిగింది. గోవులను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం అందుకున్న ప్రేమ్ కుమార్ అనే వ్యక్తి వాటిని అడ్డుకోవడానికి యత్నించాడు. ఈ క్రమంలో గోవుల వాహనం వెంట వచ్చిన కారులోని దుండగులు అతనిపై దాడికి దిగారు.కత్తులు, కర్రలు, రాళ్లతో ప్రేమ్ కుమార్‌పై ఏడుగురు వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేశారు. దీంతో ప్రేమ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. వారి నుంచి తప్పించుకుని గాయాలతో బయటపడిన బాధితుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. గోవుల అక్రమ రవాణా, దాడి ఘటనపై మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గాయపడిన ప్రేమ్ కుమార్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు.

# వైసీపీలో రెండేళ్లు పనిచేసినందుకు ఇప్పటికీ శిక్ష అనుభవిస్తున్నా..

## నా వ్యాపారాలు చూసుకోలేకపోతున్నా: టీడీపీ ఎమ్మెల్యే

గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులుపడ్డానని.. అప్పటి కేసులతో ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నానని చెప్పుకొచ్చారు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు . గత ప్రభుత్వ హయాంలో తాను రెండేళ్ల పాటూ పనిచేసేందుకు ఇప్పటికి శిక్షను అనుభవిస్తున్నానన్నారు. తనపై వరుసగా అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు.. తాను టీడీపీలో చేరిన రెండు రోజులకే, నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నందుకు.. గత ప్రభుత్వం కక్షసాధించేందుకు హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సహా తనపై చాలా కేసులు పెట్టారన్నారు. గత ప్రభుత్వం తనపై అక్రమ కేసులు నమోదు చేయడంతో.. 18 నెలలుగా తన పాస్‌పోర్ట్ ఆగిపోయిందన్నారు. తనకు అమెరికాలో వ్యాపారాలు ఉన్నాయని.. అక్కడికి వెళ్లి వ్యాపారాలు చూసుకోలేని పరిస్థితి ఎదురయ్యిందన్నారు. ఓ కేసు వాయిదా కోసం ఎమ్మెల్యే వెంకట్రావు మచిలీపట్నం కోర్టుకు హాజరయ్యారు.. ఆ సమయంలో ఈ కేసుల గురించి ప్రస్తావించారు.తాను వైఎస్సార్‌సీపీలో చేరి అన్నం పెడితే తనకు సున్నం పెట్టారంటూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఘాటుగా స్పందించారు. ఏపీ హైకోర్టు ఉత్తర్వులతో ఇటీవల తన పాస్‌పోర్ట్ రెన్యువల్




అయ్యిందని.. కింది కోర్టుల ఆదేశాలను పాటించాలని హైకోర్టు తనకు సూచించిందన్నారు. తన అమెరికా పర్యటనకు సంబంధించిన వివరాలను మచిలీపట్నం, విజయవాడ కోర్టులు కోరాయన్నారు. తాను అమెరికా ఎప్పుడు వెళతాను.. తిరిగి ఎప్పుడు వస్తానో వివరాలను కోర్టుకు అందజేయాలని ఆదేశించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ మేరకు కోర్టులకు అవసరమైన వివరాలు, డాక్యుమెంట్లు సమర్పించిన తర్వాతే అమెరికా వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. అన్ని కుదిరితే దాదాపు 18 నెలల తర్వాత అమెరికాకు వెళ్లే అవకాశం వస్తుందన్నారు. విగ్రహాలను ఏర్పాటు చేసే అంశంపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కృష్ణా జిల్లాలో మహనీయుల సేవలకు గుర్తుగా వారి విగ్రహాలు పెట్టే విషయాన్ని తాను జెడ్పీ సమావేశాల్లో ప్రస్తావించానన్నారు. అయితే ఈ అంశంపై పాలకవర్గం, అధికారులు నిర్ణయం తీసుకోలేదు అన్నారు. మహనీయుల విగ్రహాల విషయంలో వెనక్కు తగ్గేది లేదని.. వారి విగ్రహాలు ఏర్పాటు చేసేంత వరకు జెడ్పీ సమావేశాలకు రానని చెప్పానని.. మాట ప్రకారమే తాను జెడ్పీ సమావేశాలకు హాజరు కావట్లేదన్నారు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.

# ఏపీలో నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం

**విజయవాడ, ఏప్రిల్ 8 :** ఏపీలో నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యాఖ్యానించారు. రైతులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సీఎం చంద్రబాబు తమను ఆదేశించారని పేర్కొన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచకూడదని, సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండొద్దని సీఎం ఉద్దేశమని చెప్పుకొచ్చారు. (బుధవారం) విజయవాడలోని గుణదల విద్యుత్ సౌధలో నూతన కార్యాలయాన్ని మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.శరవేగంగా సబ్ స్టేషన్స్ నిర్మాణాలు..గుణదల విద్యుత్ సౌధలో నూతన కార్యాలయం ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అందరి కృషి కారణంగానే విద్యుత్ శాఖకు మంచి పేరు వచ్చిందని అన్నారు. నూతన సబ్ స్టేషన్స్ నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని



స్పష్టం చేశారు.సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారు..విపత్తుల సమయాల్లో మన విద్యుత్ శాఖ అధికారుల పని తీరు అభినందనీయమని అన్నారు. గంటల వ్యవధిలోనే విపత్తు తర్వాత విద్యుత్ సరఫరా, స్తంభాలు ఏర్పాటు చేయడంలో సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రజలకు ఇంకా మంచి సేవలు అందించాలని సిబ్బందిని కోరారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా విద్యుత్ శాఖ పని చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# అమరావతి పనులపై సమీక్ష.. మంత్రి నారాయణ ఆదేశాలివే

**అమరావతి, ఏప్రిల్ 8:** అమరావతి అభివృద్ధిని వేగవంతం చేస్తూ వివిధ భవనాలు, ఇళ్లు, మౌళిక సదుపాయాల నిర్మాణాన్ని పూర్తి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి నారాయణ((బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెలలోనే పలు భవనాల నిర్మాణం పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించడంపై సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. పనులు వేగంగా పూర్తి చేయాలని సంస్థల అధికారులను, కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు. అమరావతిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగుల కోసం మొత్తం 4,026 ఇళ్లను ప్రభుత్వం నిర్మిస్తున్న విషయం తెలిసిందే. నిర్మాణాలు పూర్తవుతున్న టవర్ల వద్ద మౌలిక సదుపాయాలు(రోడ్లు, డ్రైనేజీ, నీటి సరఫరా,



విద్యుత్ సౌకర్యాలు) కల్పించడంపై సమావేశంలో చర్చించారు. ఈ సదుపాయాలు సకాలంలో అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో ఏజీఐసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్, ఇంజినీర్లు, వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యూకే కోర్టు వ్యాఖ్యలపై ఏపీ హైకోర్టు తీవ్ర అభ్యంతరం

**అమరావతి, ఏప్రిల్ 8:** భారతదేశ న్యాయస్థానాలపై విదేశీ కోర్టులిచ్చే ఉత్తర్వులు ప్రభావితం చేయవని హైకోర్టు స్పష్టం చేసింది. పిల్లల సంరక్షణ విషయంలో తల్లిదండ్రుల బాధ్యత వ్యవహారమై భారతీయ కోర్టులు విచారణాధికార పరిధిని వినియోగించకుండా దూరంగా ఉంటాయని, యూకే కోర్టు చేసిన వ్యాఖ్యలపై హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇలాంటి వ్యాఖ్యలు వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆక్షేపించింది. భారత న్యాయవ్యవస్థపై ఇలాంటి సంకుచిత ధోరణి, వలసవాద ఆనవాళ్లు పునరుద్ధరించడానికి అనుమతించబోమని స్పష్టం చేసింది.పలు అంశాలపై అభ్యంతరం: అత్తమామలు, భార్య తన కుమార్తెను అక్రమంగా నిర్బంధించారని ఇంగ్లండ్‌లో స్థిరపడిన గుంటూరు జిల్లాకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గతేడాది హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. యూకే




ఫ్యామిలి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి బిడ్డను తనకు అప్పగించాలని, ఆ అనుమతించాలని కోరారు. ఈ సందర్భంగా యూకే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పరిశీలించిన హైకోర్టు అందులోని పలు అంశాలపై అభ్యంతరం తెలిపింది.విదేశీ కోర్టు ఉత్తర్వులకు కట్టుబడాల్సిన అవసరం లేదు: హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్, గుంటూరు కుటుంబ న్యాయస్థానంలో సంరక్షణ పిటిషన్ దాఖలైన విషయం తెలిసి కూడా యూకే కోర్టు.. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం భారతీయ న్యాయస్థానాలను తక్కువ చేయడమేనని ఆక్షేపించింది. హెబియస్ నిర్ణయించేటప్పుడు విదేశీ కోర్టు ఉత్తర్వులకు కట్టుబడాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. నిర్ణయం తీసుకునే అధికారం తమకుందని వెల్లడించింది.రోజూ 30 నిమిషాలు వీడియోకాల్: ఆ పాపకు మైనారిటీ తీరే వరకు తల్లి వద్ద ఉంటుందని స్పష్టం చేసింది. తండ్రి ఆ పాపతో రోజూ 30 నిమిషాలు వీడియోకాల్ మాట్లాడేందుకు వీలుకల్పించింది. పాపకు మైనారిటీ తీరే వరకు ఏడాదికోసారి ఆమెను ఇంగ్లండ్‌కు తీసుకెళ్లొచ్చు అని ఉత్తర్వుల్లో పేర్కొంది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్, జస్టిస్ తుహిన్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెల్లడించింది.

# ఈ ఏడాదిలో మరోసారి సామూహిక గృహ ప్రవేశాలు: ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 8:** సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం ఈ ఏడాదిలో మరోసారి చేపట్టాలని సీఎం చంద్ర బాబు నిర్ణయించారు. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అంది ంచాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా తీసుకున్న పథకాలు, కార్యక్రమాలను పక్కా ప్రణాళికలతో అమలు చేయాలని ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదన్నారు. సచివా లయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షిం చారు. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విషయంలో ఆలస్యం ఉండకూడదన్నారు. ఇంటి స్థలాల పంపిణీ ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభి ంచాలని సూచించారు. దాదాపు 2 లక్షల మంది ఇళ్ల స్థలాలు కోరినట్టు సర్వేలో తేలిందన్నారు. ఆ దిశగా చర్యలకు అధికారులను సీఎం ఆదేశించారు.వర్షాకాలంలో ఇసుక సరఫరాలో



ఇబ్బందులు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఇసుక రీచ్‌ల వద్ద, స్టాక్ యార్డుల వద్ద ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేకుండా గట్టి నిఘా పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు సంతృప్తి కలిగించే రీతిలో సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు.కాలేజీ విద్యను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలి: కాలేజీ విద్యను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుత కాలానికి తగినట్లుగా రీ-ఓరియేంటేషన్ చేయాల్సి ఉందన్నారు. యూనివ ర్శిటీలతో నిత్యం అనుసం ధానం కావాలన్నారు. ట్రెడిష న్ కోర్సులతో పాటు డిమాండ్ ఉన్న వాటిని, కొత్త కరిక్యులాన్ని ప్రవేశపెట్టాలని ఆదేశించారు. ఆంధ్రా యూనివర్శిటీతో పాటు మిగిలిన వర్శిటీలూ ర్యాంకుల ను మరింతగా పెంచుకో వాలన్నారు. ఉన్నత విద్య మండలి మరింత చురుగ్గా పనిచేసేలా అధికారులు కృషి చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి ఫిర్యాదులు, విమర్శలు రాకూడదని స్పష్టం చేశారు.ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన: ప్రజల్లో, యువతలో ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించేలా శాప్ విభాగం తన యాక్టివిటీని మరింత పెంచాలన్నారు. 5కే రన్ వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు, మరణాలు జరుగుతున్నందున నివారించాలన్నా రు. కఠిన నిబంధనలు అమలు కన్నా ముందు ప్రజలను చైతన్య పరచాలన్నారు.పిడుగుపాటుకు ప్రజల ప్రాణాలు పోకూడదు: విద్యుత్, కేబుల్ తీగలు వేలాడుతున్న కారణంగా అగ్ని ప్రమాదాలు జరగకూడదన్నారు. పిడుగు పాటుకు ప్రజల ప్రాణాలు పోకూడదనే ముందస్తుగా అలెర్ట్ మెసేజ్‌లు పంపుతున్నా అక్కడక్కడా మరణాలు జరగడం పట్ల సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. మెసేజ్‌లు పెట్టటంతో పాటు క్షేత్ర స్థాయి సిబ్బందినీ అలెర్ట్ చేయాలని ఆదేశించారు. ఫలానా టవర్ లోకేషన్ పరిధిలో పిడుగులు పడే ప్రమాదం ఉందని నెట్ వర్క్ ద్వారా ప్రజలకు తెలియచేసేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. అవేర్ 2.0 మొబైల్ యాప్‌ను సీఎం ఆవిష్కరించారు.

# గుంటూరులో అంబటి రాంబాబు వీరంగం.. పోలీసులతో దురుసు ప్రవర్తన

**గుంటూరు, ఏప్రిల్ 8:** మాజీ మంత్రి అంబటి రాంబాబు సోదరులు గుంటూరులో మరోసారి హంగామా సృష్టించారు. జిల్లాలోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలకు వైసీపీ పిలుపునిచ్చింది. వైసీపీ నిరసనకు పోలీసులు అనుమతి ఇచ్చారు. శాంతియుతంగా నిరసనలు చేపట్టాలని సూచించారు. ఇందుకు విరుద్ధంగా ఆంధ్రజ్యోతి కార్యాలయంవైపుకు దూసుకెళ్లేందుకు అంబటి రాంబాబు, అతడి సోదరుడు అంబటి మురళి యత్నించారు. వైసీపీ కార్యకర్తలతో కలిసి బారికేడ్లను తోసుకుంటూ వెళ్లారు. అడ్డుకో బోయిన పోలీసులతో అంబటి రాంబాబు వాగ్వాదానికి దిగారు. వారితో దురుసుగా ప్రవర్తించారు. తాము అధికారంలోకి వచ్చాక మీ అంతు చూస్తామంటూ పోలీసులకు వార్నింగ్ ఇస్తూ అంబటి సోదరులు వీరంగం సృష్టించారు. ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద అంబటి రాంబాబు, వైసీపీ నేతలు రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు.గతంలో కూడా అంబటి



రాంబాబు పలు చోట్ల బారికేడ్లను తోసివేయడం, అడ్డుకున్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించి వారిని హెచ్చరించిన విషయం తెలిసిందే. మాజీ సీఎం జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంలో సత్తెనపల్లి వద్ద పోలీసులు ఏర్పాటు చేసి బారికేడ్లను తోసివేసి అంబటి రాంబాబు హల్‌చల్ చేశారు. ఈరోజు కూడా గుంటూరు ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద పోలీసులతో అంబటి రాంబాబు ప్రవర్తించిన తీరు తీవ్ర రచ్చకు దారితీసింది.

# జగన్ హయాంలో వ్యవసాయానికి తీరని నష్టం: అచ్చెన్నాయుడు



**పశ్చిమగోదావరి జిల్లా , ఏప్రిల్ 8 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో వ్యవసాయానికి తీరని నష్టం జరిగిందని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ( తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లలో గోదావరి జిల్లాల్లో కాలువలో కనీసం మట్టి కూడా ఎందుకు తీయలేదని ప్రశ్నించారు. (బుధవారం) పశ్చిమగోదావరి జిల్లాలో అచ్చెన్నాయుడు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.వైసీపీ హయాంలో అన్నదాతలు చేసేదేమీ లేక క్రాప్ హాలిడే ప్రకటించారని ప్రస్తావించారు. జగన్ దుర్మార్గుడు.. రూ.12 లక్షల కోట్లు అప్పు చేసి పోయారని ధ్వజమెత్తారు. దుర్మార్గుడు జగన్ చేసిన అప్పులకు తమ ప్రభుత్వం వడ్డీ కడుతోందని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో వ్యవసాయ కాలువలను ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో జగన్ పోలవరాన్ని ముంచేశారని ఆగ్రహించారు. దిక్కుమాలిన పేపర్, దిక్కుమాలిన టీవీతో పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ అండ్ కోకు దమ్ము ధైర్యం ఉంటే రావాలని.. ఐదేళ్లలో వ్యవసాయానికి ఎంత ఖర్చు పెట్టారో మాటాడుదామని అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు.

# తప్పు తెలియకుండా చేసినా ఆ ప్రభావం ప్రభుత్వంపైన పడుతోంది

**అమరావతి, ఏప్రిల్ 8:** ప్రజాప్రతినిధులకు తెలియకుండా వారి బంధువులు, అనుచరులు తప్పులు చేసినా ఆ ప్రభావం వారి పైనా, ప్రభుత్వం పైనా పడుతుం దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలను హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం ఆ జిల్లాకు చెందిన కూటమి నేతలతో ఉండవల్లి లోని తన నివాసంలో సీఎం భేటీ అయ్యారు. ఈ సంద్భంగా సీఎం నేతలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రవర్తన మారకపోతే ఇబ్బంది పడతావు: శ్రీకాకుళం జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు కొనసాగలంటే జాగ్రత్తగా పనిచేసుకుంటూ వెళ్లాలని సీఎం సూచించారు. పాతపట్నం టీడీపీ ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు సీఎం చంద్రబాబు గట్టిగా క్లాస్ తీసుకున్నారు. తన వ్యవహారశైలిపై చాలా ఫిర్యాదులు వచ్చారన్నారు. పాతపట్నం మొదటి నుంచీ టీడీపీకి బలమైన నియోజకవర్గమని, అక్కడ వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జి కూడా బలంగా లేరని, తన ప్రవర్తన వల్ల పార్టీకి నష్టం జరిగే పరిస్థితి కనిపిస్తోందని హెచ్చరించారు.ప్రవర్తన, మాటతీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బంది పడాల్సి వస్తుందని వివరించారు. ఇక్కడ వ్యక్తుల కంటే పార్టీయే ముఖ్యమని వెల్లడించారు. పార్టీకి ఇబ్బంది కలిగేలా ఎవరు ప్రవర్తించినా సహించను అని సీఎం



హెచ్చరించారు. ఎన్నికల్లో గెలవడం సొంత ప్రతిభ అనుకోవద్దని, అది కూటమి పార్టీల ఐక్యతతో వచ్చిన విజయమని తెలిపారు. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారు మరింత అణకువగా ఉండాలని సూచించారు.

ప్రజాప్రతినిధుల పనితీరు విశ్లేషణ: వివిధ సర్వేల ఆధారంగా జిల్లా ప్రజాప్రతినిధుల పనితీరును సీఎం విశ్లేషించారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండడం, ప్రవర్తించే తీరు, సమస్యల పరిష్కారం తదితర అంశాల ఆధారంగా ప్రోగ్రెస్ రిపోర్ట్?లు అందజేశారు. అన్ని సామాజిక వర్గాల్ని కలుపుకొని వెళ్లేలా, అందర్నీ ఆకట్టుకునేలా పని చేయాలని సూచించారు. నేతలు అంతా ఐక్యంగా ఉంటూ, ఇగో పక్కన పెట్టి పనిచేయాలని స్పష్టం చేశారు. తొలిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలు ఇక పైనా కొనసాగాలనుకుంటే మరింత జాగ్రత్తగా వ్యవహరించాలి అన్నారు.మరోవైపు నేరడి బ్యారేజీ అంచనాలు సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఏడాదిలోగా ప్రాజెక్టు పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు. శ్రీకాకుళం జిల్లా ప్రజా ప్రతినిధులతో ఉండవల్లిలోని నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను ప్రజాప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. శ్రీకాకుళం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటును పరిశీలిస్తామని సీఎం తెలిపారు.వివిధ ఉద్యమాల సమయంలో ప్రజలపై నమోదైన కేసులు ఎత్తేయాలని అధికారులను ఆదేశించారు. వంశధార లెఫ్ట్ మెయిన్ కెనాల్ ఆధునికీకరణకు అంగీకరించారు. మహేంద్ర తనయ ప్రాజెక్టు నిర్మాణ పనులపై చంద్రబాబు ఆరా తీశారు. పనులు వేగంగా జరుగుతున్నాయని.. ఈ ఏడాది 2 టీఎంసీల నీటిని నిల్వ చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. శ్రీకాకుళం జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు కంటిన్యూ కావాలనుకుంటే జాగ్రత్తగా పనిచేసుకుంటూ వెళ్లాలనిచేయాలని, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి సూచించారు.చారిత్రాత్మక ఘట్టం: జిల్లాలో నేరడి ప్రాజెక్టును ప్రాధాన్యాంశంగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపడతామని, ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ నేరడి ప్రాజెక్టు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. ఈ ప్రాజెక్టు గెజిట్ నోటిఫికేషన్ ప్రతిని సీఎం చంద్రబాబుకు అందజేశారు.డబుల్ ఇంజన్ సర్కార్ మద్దతుతో నేరడి ప్రాజెక్టు నిర్మాణం వైపు అడుగులు వేస్తుండటం ఆనందంగా ఉందని చెప్పారు. దశాబ్దాలుగా ఈ సమస్యపై పోరాటం చేస్తున్న శ్రీకాకుళం జిల్లా ప్రజలకు, ముఖ్యంగా సాగునీటి, నీటి భద్రత కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఇది గొప్ప శుభవార్త అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# బిహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కౌంట్‌డౌన్- నీతీశ్ చివరి కేబినెట్ సమావేశం

బిహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కౌంట్‌డౌన్ మొదలైంది. ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఇప్పటికే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన ఏప్రిల్ 10న రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ వెంటనే ముఖ్యమంత్రి పదవికి నీతీశ్ రాజీనామా చేస్తారని తెలుస్తోంది. దీంతో రాష్ట్రంలో తొలిసారిగా బీజేపీ సారథ్యంలో జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డీఏ) ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం కానుంది. 2005 నుంచే మధ్యలో కొన్ని విరామాలతో బిహార్‌లో ఎన్‌డీఏ కూటమి అధికారంలో ఉన్నప్పటికీ, ప్రభుత్వానికి సారథ్యం వహించే ఛాన్స్ మొట్టమొదటిసారిగా బీజేపీకి లభించబోతోంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి ఘన విజయం సాధించిన 5 నెలలలోపే జరుగుతున్న ఈ మార్పు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈనేపథ్యంలో రాబోయే వారం రోజుల్లో రాష్ట్రంలో ఎలాంటి కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం.5 నెలల్లోనే అనూహ్య మలుపులు2025 నవంబరులో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆసక్తికర ఫలితాలు వచ్చాయి. బిహార్ అసెంబ్లీ చరిత్రలో తొలిసారిగా బీజేపీ అత్యధికంగా 89 స్థానాలను గెలుచుకొని సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. నీతీశ్ కుమార్ సారథ్యంలోని జేడీయూ 85 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని మొత్తం 243 స్థానాలకుగానూ 202 సీట్లను ఎన్‌డీఏ కూటమి కైవసం చేసుకుంది. ఆ వెంటనే 10వసారి బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. కట్ చేస్తే, తాను రాజ్యసభకు



వెళ్తానని 2026 మార్చి 5న నీతీశ్ అధికారికంగా ప్రకటించారు. మార్చి 16న రాజ్యసభకు ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మార్చి 30న బిహార్ శాసన మండలి సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఏప్రిల్ 10న రాజ్యసభ సభ్యుడిగా నీతీశ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే బిహార్ రాజకీయం ఈవిధమైన అనూహ్య మలుపులు తిరగడం గమనార్హం.నేడు నీతీశ్ చివరి కేబినెట్ భేటీబిహార్ సీఎం నీతీశ్ కుమార్ బుధవారం రోజు (ఏప్రిల్ 8న) రాష్ట్ర మంత్రిమండలి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రెండు దశాబ్దాలకుపైగా ముఖ్యమంత్రిగా వ్యవహరించిన ఆయన సారథ్యంలో జరుగుతున్న చివరి భేటీ ఇదే కానుంది. 2030 వరకు, ఆ తర్వాత బిహార్ అభివృద్ధి కోసం చేపట్టనున్న అభివృద్ధి ప్రాజెక్టులపై ఈ సమావేశంలో నీతీశ్ దిశా నిర్దేశం చేయనున్నారు. ఆయన ప్రారంభించిన ప్రాజెక్టులను రాబోయే కాలంలో పూర్తి చేయాలనే అంశంపైనా చర్చ జరగనుంది. జాతీయ రాజకీయాల్లోకి నీతీశ్‌సీఎం నీతీశ్ గురువారం రోజు (ఏప్రిల్ 9న) దిల్లీలో జరగనున్న జేడీయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ ఏడాది మార్చిలోనే జేడీయూ జాతీయ అధ్యక్షుడిగా ఆయన తిరిగి ఎన్నికయ్యారు. రాబోయే మూడేళ్ల పాటు పార్టీ చీఫ్‌గా నీతీశే వ్యవహరిస్తారు. ఇక శుక్రవారం రోజు (ఏప్రిల్ 10న) రాజ్యసభ సభ్యుడిగా నీతీశ్ ప్రమాణ స్వీకారం చేస్తారు. ఆయనతో పాటు కొత్తగా ఎన్నికైన, తిరిగి ఎన్నికైన ఎంపీలతో ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. దీంతో లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ, శాసనమండలి అనే నాలుగు చట్ట సభలలోనూ సభ్యుడిగా వ్యవహరించిన రికార్డును నీతీశ్ సొంతం చేసుకుంటారు. శనివారం రోజు (ఏప్రిల్ 11న) దిల్లీ నుంచి బిహార్‌కు నీతీశ్ తిరిగొస్తారు. ఆదివారం (ఏప్రిల్ 12న) లేదా సోమవారం (ఏప్రిల్ 13న) ముఖ్యమంత్రి పదవికి ఆయన రాజీనామా చేసే అవకాశాలు ఉన్నాయి. దీంతో బిహార్ పాలనలో ఆయన క్రియాశీలక భాగస్వామ్యం ముగ
స్తుంది.ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యేల సమావేశ
ఏప్రిల్ 11న (శనివారం) సాయంత్రంకల్లా రాష్ట్ర రాజధాని పట్నాకు చేరుకోవాలని ఎన్‌డీఏ కూటమి తమ ఎమ్మెల్యేలు అందరికీ సూచించింది. బీజేపీ, జేడీయూ, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), హిందుస్తానీ ఆవామ్ మోర్చా (సెక్యులర్), రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు సైతం తమ శాసనసభ్యులకు ఈమేరకు ఆదేశాలు జారీ చేశాయి. ఆదివారం (ఏప్రిల్ 12న) లేదా సోమవారం (ఏప్రిల్ 13న) పాట్నా నగరం వేదికగా ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యేల సమావేశం జరిగే అవకాశం ఉంది. ఈ భేటీలోనే శాసనసభా పక్ష నేతను ఎన్నుకోనున్నారు.కొత్త ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎంపికబిహార్ కొత్త సీఎం ఎవరు అనేది బీజేపీ కేంద్ర నాయకత్వమే నిర్ణయిస్తుందని తెలుస్తోంది. అసెంబ్లీ సీట్ల సంఖ్య పరంగా రాష్ట్రంలోనే అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీకే సీఎం పదవి దక్కబోతోందని సమాచారం. సీఎం ఎంపికలో నీతీశ్ కుమార్ సలహాను కూడా బీజేపీ అగ్రనేతలు తీసుకుంటారని బిహార్ బీజేపీ అధ్యక్షుడు సంజయ్ సారావోగి తెలిపారు. నీతీశ్ కుమారుడు నిశాంత్ కుమార్‌ను కొత్త ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేస్తారని అంటున్నారు. ఆయన మార్చి 8నే జేడీయూలో అధికారికంగా చేరారు.నూతన ప్రభుత్వం
నీతీశ్ కుమార్ రాజకీయ వారసుడు నిశాంత్ కుమార్ ఏప్రిల్ 14న లేదా 15న ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయి. ఈవిధంగా బిహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం కానుంది. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ముందే, మంత్రి పదవుల పంపకాలపై ఎన్‌డీఏ కూటమిలోని పార్టీలు ఒక అవగాహనకు రానున్నాయి. తదుపరిగా పార్టీలవారీగా మంత్రిత్వ శాఖల కేటాయింపు జరుగుతుంది.

## ఎన్నికల నిర్వహణకు రూ.1,302 కోట్లు

**చెన్నై:** రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణ కోసం రూ.1,302కోట్ల కేటాయించినట్లు ఎన్నికల ప్రధాన అధికారి అర్చనా పట్నాయక్ తెలిపారు. ఈ నెల 23న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్, మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుందని ప్రకటించారు. ఈ నేపథ్యంలో, అర్చనా పట్నాయక్ సచివాలయంలోని తన కార్యాలయంలో మంగళవారం ఎన్నికల సన్నాహాలపై మీడియాకు వివరించారు. అసెంబ్లీలోని 234 నియోజకవర్గాల్లో పోలి ంగ్‌కు అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. సమస్యాత్మకమైనవిగా గుర్తించిన 5,938 పోలింగ్ కేంద్రాలు, అలాగే 3,302 ప్రాంతాల్లో పోలీస్ భద్రత పెంచేలా చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు పూర్తిచేసేందుకు రూ.1,302 కోట్లు కేటాయించామని, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో రూ.975కోట్లు, అదేవిధంగా 2024



పార్లమెంట్ ఎన్నికలకు రూ.1,009కోట్లు కేటాయించినట్లు ఆమె వివరించారు.అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఈ నెల 13వ తేదీలోగా పారా మిలిటరీ బలగాలు రాష్ట్రానికి వస్తాయన్నారు. ఇప్పటి వరకు 85యేళ్లకు పైబడిన 2.5లక్షల మంది సీనియర్ సిటీజన్లు, పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఓటు నమోదు చేసుకున్నారని అర్చనా పట్నాయక్ తెలిపారు.

## మందుబాబులకు చేదు వార్త.. మూడు రోజులు షాపులు బంద్



**చెన్నై:** శాసనసభ ఎన్నికల సందర్భంగా మూడు రోజులపాటు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. ఎన్నికల పోలింగ్ జరగటానికి ముందుగా రెండు రోజులపాటు, పోలింగ్ రోజున టాస్మాక్ మద్యం దుకాణాలను మూసివేయనున్నట్లు సంస్థ అధికారులు తెలిపారు. ఈ నెల 21 నుండి 23వ తేదీ వరకు మద్యం దుకాణాలనూ మూసివేస్తామని పేర్కొన్నారు. ఇదే పోలింగ్ జరుగనున్న మే నెల 4న మద్యం దుకాణాలు మూతపడతాయని ప్రకటించారు.


## తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం




**న్యూఢిల్లీ:** కేంద్ర ఎన్నికల సంఘం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసింది. ఈసారి బెంగాల్‌లో ఎన్నికలు స్వేచ్ఛగా, నిర్భయంగా జరుగుతాయని పేర్కొన్నది. ఈసీ తన ఎక్స్ అకౌంట్‌లో ఓ ట్వీట్ పోస్టు చేసింది. హింస లేకుండా, బెదిరింపులు లేకుండా, తనిఖీలు లేకుండా, పోలింగ్ బూత్‌ల్లో జామ్ లేకుండా ఎన్నికల నిర్వహణ జరగనున్నట్లు ఈసీ పేర్కొన్నది. ఇక ఆ రాష్ట్రానికి చెందిన తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి కూడా ఈసీ గట్టి వార్నింగ్ ఇచ్చింది. టీఎంసీకి సూటిగా హెచ్చరిక చేస్తున్నట్లు తన ట్వీట్‌లో ఈసీ చెప్పింది. కచ్చితంగా ఈసారి బెంగాల్‌లో ఎన్నికలు నిర్భయంగా, స్వేచ్ఛగా జరుగుతాయని పేర్కొన్నది.అయితే ఉదయం సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తృణమూల్ నేతలు కలిశారు. అక్కడ టీఎంసీ ఎంపీ డెరిక్ ఒబ్రెయిన్ .. సీఈసీపై గట్టిగా అరిచినట్లు తెలిసింది. ఆ సమయంలో సీఈసీ జ్ఞానేశ్, డెరిక్ ఒబ్రెయిన్ మధ్య వాగ్వాదం నడిచింది. తమను వెళ్లిపోవాలని సీఈసీ అరిచినట్లు ఒబ్రెయిన్ ఆరోపించారు. కానీ టీఎంసీ నేత చేసిన వ్యాఖ్యలను ఈసీ కొట్టిపారేసింది. సీఈసీని ఘోష్, సాకేత్ గోకలే ఉన్నారు. 27 లక్షల మంది ఓటర్ల తొలగింపు అంశంలో ఈసీతో చర్చించేందుకు టీఎంసీ ప్రయత్నించింది. ఏప్రిల్ 23, 29 తేదీల్లో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

## ఖర్గేపై అసోం సీఎం హిమంత వ్యాఖ్యలు అత్యంత అవమానకరం

కాంగ్రెస్ చీఫ్, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేను ఉద్దేశించి అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చేసిన వ్యాఖ్యలపై హస్తం పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు. ఖర్గేపై అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం అత్యంత సిగ్గుచేటు, అసహ్యకరం అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.' ఖర్గే దేశంలోని అత్యంత సీనియర్ నాయకుల్లో ఒకరు. ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మాత్రమే కాదు. దేశంలోని దళితులు, అణగారిన వర్గాలకు ఒక గొంతుక కూడా. అలాంటి సీనియర్ నాయకుడిని అవమానించడం అంటే కోట్లాది భారతీయులను అవమానించినట్టే అవుతుంది. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించాలి. ఈ అవమానకర వ్యాఖ్యలపై మీ అభిప్రాయం ఏమిటో దేశానికి చెప్పాలి. బీజేపీ ఈ వ్యాఖ్యలను సమర్థిస్తుందా? లేదా అనేది స్పష్టం చేయాలి' అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు.అసలేం జరిగిదంటే?అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ భార్య రిణికి భూయాన్‌కు సంబంధించిన ఆస్తుల వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఆరోపించారు. ఆమెకు ఇతర దేశాల పాస్‌పోర్ట్‌లు ఉన్నాయని, అలాగే విదేశాల్లో ఆస్తులు, బినామీ కంపెనీలలో పెట్టుబడులు ఉన్నాయని ఆరోపించారు. అయితే



వీటిని హిమంత ఖండించారు. అవన్నీ నిరాధారా ఆరోపణలు అని కొట్టిపారేశారు. పాకిస్థాన్‌కు చెందిన సోషల్ మీడియా గ్రూపు నుంచి తీసుకున్న తప్పుడు సమాచారంలో కాంగ్రెస్ ఈ కల్పితమైన ఆరోపణలు చేసిందని అన్నారు.పవన్ ఖేడా తనపై తప్పుడు ఆరోపణలు చేశారని సీఎం భార్య ఫిర్యాదు చేశారు. దీంతో పవన్ ఖేడాను ప్రశ్నించేందుకు మంగళవారం అసోం పోలీసులు దీల్లీలోని ఆయన నివాసానికి వెళ్లి సోదాలు నిర్వహించారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం, విదేశాంగ మంత్రిత్వ శాఖను ఖర్గే ప్రశ్నించారు. సీఎం భార్యపై వచ్చిన ఆరోపణలపై కేంద్ర సంస్థలు దర్యాప్తు చేసి, నిజమెంటో ప్రజలకు తెలియజేయాలని అన్నారు.దీనిపై అసోం సీఎం హిమంత శర్మ స్పందిస్తూ ఖర్గేపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'మీకేమైనా పిచ్చి పట్టిందా? నిజం తెలియకపోతే ఎందుకు మాట్లాడుతున్నా రు? ముందుగా తెలుసుకోవాలి. ఇది సరైనదో కాదో, మాకు ఈ ఆరోపణ అందిందో లేదో విదేశాంగ మంత్రి అడగాల్సింది' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఖర్గే వయస్సును ప్రస్తావిస్తూ కూడా విమర్శలు చేయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుకాగా, ఎన్నికల అఫిడవిట్‌లో తన భార్యకు విదేశాల్లో ఉన్న ఆస్తులు ప్రస్తావిం చలేదని ఆరోపిస్తూ హిమంత బిశ్వ శర్మ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ కమిషన్‌ను ఆశ్రయించింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కుబాలుక్బారి నియోజ కవర్గం నుంచి హిమంతపై పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బిదిషా నియోగ్ ఫిర్యాదును సమర్పించారు. ఆయన భార్య రినికి భుయాన్ శర్మకు చెందిన విదేశీ ఆస్తులకు సంబంధించిన సమాచారాన్ని కావాలనే వెల్లడించలేదని పేర్కొన్నారు. ఫామ్ 26 ప్రకారం, చట్టబద్ధమైన నిబంధనలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి సమర్పించిన అఫిడవిట్‌లో ఎలాంటి విదేశీ లేదా ఆఫ్‌షోర్ ఆస్తుల గురించి ప్రస్తావించలేదని నియోగ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు దుబాయ్ ల్యాండ్ డిపార్ట్‌మెంట్ నుంచి సేకరించిన డాక్యుమెంటరీని దీనికి ఆధారంగా ఆమె సమర్పించారు.ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదుఈ విషయంపై కాంగ్రెస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈసీ)కు సైతం ఫిర్యాదు చేసింది. దుబాయ్, అమెరికావంటి దేశాల్లో ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 కింద విచారణ జరపాలని కోరుతూ ఈసీకి చేసిన ఫిర్యాదులో పేర్కొంది.అసోంలో ఏప్రిల్ 9న ఒకే దశలో 126 నియోజ కవర్గాలకు పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారానికి తెరపడింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ వరుసగా మూడోసారి అధికారాన్ని చేపట్టాలని చూస్తోంది. ఈసారి అధికార పార్టీని గద్దె దించాలని కాంగ్రెస్ యోచిస్తోంది. ఈ నేపథ్యంలో వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారింది.

## భవానీపుర్ అసెంబ్లీ స్థానానికి మమత నామినేషన్- సువేందు అధికారితో మరోసారి ఢీ

**బంగాల్:** రాజకీయాల్లో మరోసారి హైవోల్టేజ్ పోరుకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ భవానీపుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బుధవారం తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. భారీ ర్యాలీ మధ్య అలిపుర్ సర్వే భవన్‌కు చేరుకున్న ఆమె, పార్టీ కార్యకర్తల నినాదాల నడుమ నామినేషన్ సమర్పించారు. కాళీఘాట్‌లోని తన నివాసం నుంచి ప్రారంభమైన రోడ్‌షోలో మమతా బెనర్జీ సుమారు 800 మీటర్లు నడుచుకుంటూ వెళ్లారు.మార్గమధ్యంలో అభిమానులకు చేతులు జోడించి అభివాదం చేశారు. తన జీవితంలో అన్నీ ఇక్కడి నుంచే ప్రారంభమయ్యాయని, తాను భవానీపుర్‌లోనే పుట్టి పెరిగానంటూ భావోద్వేగంగా స్పందించారు. అయితే ఈసారి భవానీపూర్ పోరు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఎందుకంటే, ఆమెకు ప్రత్యర్థిగా బీజేపీ నాయకుడు, ప్రతిపక్ష నేత సువేందు అధికారి రంగంలో ఉన్నారు. ఇప్పటికే 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో మమతా బెనర్జీని ఓడించిన సువేందు అధికారి, ఈసారి భవానీపుర్‌లో కూడా ఆమెను ఎదుర్కొంటున్నారు. దీంతో ఈ పోటీపై రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.2021లో నందిగ్రామ్‌లో ఓటమి తర్వాత మమతా బెనర్జీ భవానీపుర్ ఉపఎన్నికలో విజయం సాధించిన విషయం తెలిసిందే. అప్పట్లో ఎమ్మెల్యే సొభాందేబ్ చట్టోపాధ్యాయ తన పదవికి రాజీనామా చేసి



ఆమెకు అవకాశం కల్పించారు. ఇప్పుడు అదే భవానీపుర్ నుంచి మమతా మళ్లీ పోటీకి దిగడం గమనార్హం. ఇదిలా ఉంటే, సువేందు అధికారి ఏప్రిల్ 2న తన నామినేషన్ దాఖలు చేశారు. ఆ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య ఆయనతో కలిసి హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో సువేందు అధికారి భవానీపూర్‌తో పాటు నందిగ్రామ్ నుంచి కూడా పోటీ చేస్తున్నారు.
ఎన్నికల ప్రచారంలో భాగంగా మమతా బెనర్జీ ఇప్పటికే పలు సభలు నిర్వహిస్తున్నారు. బీజేపీని "బంగాలీ సంస్కృతికి బాహ్య శక్తి"గా చిత్రీకరిస్తూ విమర్శలు చేస్తున్నారు. "ఎగ్ అండ్ ఫిష్" వ్యాఖ్యలతో ప్రాంతీయ భావోద్వేగాలను ప్రస్తావిస్తున్నారు. అలాగే ఇతర రాష్ట్రాల్లో బంగాలీ కార్మికులపై జరుగుతున్న దాడుల అంశాన్ని కూడా ఆమె ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు. ఇక తృణమూల్ కాంగ్రెస్ తమ ఎన్నికల ప్రచారంలో సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా లక్ష్మీర్ భండార్ పథకాన్ని హైలైట్ చేస్తోంది. ఈ పథకం కింద సాధారణ వర్గ మహిళలకు నెలకు రూ.1500, ఎస్సీ/ఎస్టీ మహిళలకు రూ.1700 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించింది. అలాగే నిరుద్యోగ యువతకు కూడా నెలకు రూ.1500 అందిస్తామని హామీ ఇస్తోంది. మరోవైపు, బీజేపీ అక్రమ వలసదారుల అంశా న్ని ప్రధాన అజెండాగా తీసుకుని ప్రచారం సాగిస్తోంది. నందిగ్రామ్ ఫలితాన్ని భవానీపుర్‌లో పునరావృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సువేందు అధికారి నామినేషన్ సందర్భంగా మాట్లాడిన అమిత్ షా, "ఈసారి ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదు. కలిపేయాలి" అంటూ కార్యకర్తల్లో జోష్ నింపారు. నామినేషన్ సందర్భంగా మమతా బెనర్జీతో పాటు పలువురు పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు. కోల్?కతా మేయర్ ఫిర్హాద్ హకీం సతీమణి రూబీ హకీం, స్థానిక నేతలు కూడా పాల్గొన్నారు. భవానీపుర్ ప్రాంతాన్ని మినీ ఇండియాగా అభివర్ణిస్తూ, వివిధ మతాలు, భాషల ప్రజలు కలిసి జీవిస్తున్న ప్రాంతమని టీఎంసీ ప్రచారం చేస్తోంది.అయితే ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించడంపై మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. "చాలా మంది పేర్లు ఓటర్ లిస్ట్ నుంచి తొలగించారు. ఎందుకు ఇలా జరిగిందో అర్థం కావడం లేదు. ఈ విషయంపై మేము మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం" అని ఆమె తెలిపారు. ఈసారి బంగాల్? అసెంబ్లీకి మొత్తం 294 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## మతం.. మూఢనమ్మకం.. క్షుద్రం.. సుప్రీంకోర్టులో ఆసక్తికర వాదనలు

**న్యూఢిల్లీ:** మతాల్లో ఉన్న మూఢవిశ్వాలను ఎత్తి చూపే హక్కు తమకు ఉందని సుప్రీంకోర్టు పేర్కొన్నది. మతవిశ్వాసాలపై న్యాయం వెల్లడించే హక్కు కూడా తమకు ఉన్నట్లు కోర్టు చెప్పింది. శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఆంక్షల కేసులో సుప్రీంకోర్టులో వాదనలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇవాళ రెండో రోజు కోర్టులో పలు కోణాల్లో ఆసక్తికర వాదనలు జరిగాయి. కేంద్రం చేసిన వాదనను సుప్రీం తిరస్కరించింది. జడ్జీలు న్యాయ రంగంలో మాత్రమే నిపుణులని, మతం అంశాల్లో కాదు అని, సాంప్రదాయాలపై సెక్యులర్ కోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించడం సరికాదు అని కేంద్రం పేర్కొన్నది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల ధర్మాసనం ఈ కేసులో వాదనలు వింటోంది. విభిన్న మతస్తులు, వారి విశ్వాసాలపై కోర్టు విస్తృతంగా చర్చించింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ.. మతంలోని మూఢవిశ్వా సాలపై కోర్టు ఎలా నిర్ణయాన్ని వెల్లడిస్తుందని ప్రశ్నించారు. మూఢ నమ్మక విధానమే ఉన్నా.. ఆ అంశాన్ని కోర్టు తేల్చలేదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 25(2)(బీ) ప్రకారం ఆ పని చట్టసభ్యులు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఫలానా విధానం మూఢనమ్మకమైందని, దీనిలో చట్టసభ ద్వారా సంస్కరణలు చేపట్టవచ్చు అన్నారు. క్షుద్ర విద్యతో పాటు ఇతర విధానాల నివారణకు అనేక చట్టాలు ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంలో జస్టిస్ అమానుల్లా స్పందిస్తూ..



ఆ వాంగ్మూలం చాలా సింపుల్‌గా ఉందని, ఓ విధానం ఎంత వరకు మూఢవిశ్వాసమో చెప్పేందుకు కోర్టుకు హక్కు ఉందని, అది మా పరిధిలోకి వస్తుందన్నారు. ఆ తర్వాత చట్టసభ పరిధిలోకి వెళ్తుందన్నారు.చట్టసభల్లో తీర్మానించిన అంశమే చివరిదని చెప్పలేరని, అలా జరగదు అని జస్టిస్ అమానుల్లా అన్నారు. మతపరమైన ఓ ప్రక్రియను మూఢనమ్మకంగా నిర్ణయించే హక్కు కోర్టుకు లేదని తుషార్ మెహతా అన్నారు. ఎందుకంటే ఆ కోర్టులో ఆ మతనిష్ణాతులు ఉండరన్నారు. చట్టం అంశాల్లో న్యాయమూర్తులే నిపుణులు అని, కానీ మతం అంశంలో కాదని ఆయన అన్నారు. నాగాలాండ్‌లో ఉన్న ఓ మతవిధానాన్ని తాను వ్యక్తిగతంగా ఓ మూఢనమ్మకంగా భావిస్తానని, మనమో విభిన్నమైన సమాజంలో ఉన్నామని, మహారాష్ట్రలో క్షుద్ర విద్యకు చెందిన చట్టం ఉందని, అయితే ఆ విద్య అక్కడ ప్రాచుర్యంలో ఉన్నట్లు వాళ్లు చెబుతారని, అందుకే ఆర్టికల్ 25(2)(బీ) ప్రకారం దాన్ని రక్షిస్తున్నట్లు తుషార్ తెలిపారు.ఆ టైంలో జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ..

# ప్రపంచాన్ని బలి చేసిన ట్రంప్ యుద్ధోన్మాదం !

అమెరికా-ఇజ్రాయిల్ చేసిన యుద్ధంతో సాధించిందేమిటి? ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేసిన ఈ ఇరు దేశాల నేతలు ఇప్పుడు చిద్విలాసంగానే ఉన్నారు. ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని చూసి చేతులు కాల్చుకున్నారు. కానీ ప్రపంచ దేశాలు ఆయిల్, గ్యాస్ దొరక్క విలవిల్లాడాయి. ధరలు పెరిగాయి. విమానాలు రద్దయ్యాయి. ఎక్కడికి పోవాలన్నా విమాన ధరలు అందనంతగా పెరిగాయి. ఇంత విధ్వంసం చేసిన ట్రంప్ ..ఇప్పుడు తాత్కాలికంగా రెండు వారాలు యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. నిజానికి శాశ్వతంగా యుద్ధాన్ని ఆపేసి, ఇరాన్ సహా నష్టపోయిన దేశాల పునర్నిర్మాణంలో పాల్గొనాలి. ఇరాన్ అధినేత ఖమేనీని అంతమొందించి, ఇరాన్‌పై బాంబు దాడులు చేసి సాధించింది మాత్రం శూన్యం. ఓ రకంగా చెప్పాలంటే ఈ యుద్ధంలో ట్రంప్ ప్రథమ దోషి. తరవాతి స్థానం నెతన్యాహూది. వీరి యుద్ధ కాంక్షకు, నిరంకుశ వైఖరికి ప్రపంచ దేశాలు అల్లాడాయి. బాంబు దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైపోతోంది. చమురు ధరలు పెరిగాయి. చమురు అందకుండా పోయింది. నౌకలు ఎక్కడిక్కడే నిలిచి పోయాయి. డాలర్ల లెక్కలో ముడిచమురు ధరలు పెరిగిపోయాయి. దాని వెనువెంటనే ఇతర దేశాల కరెన్సీల, ముఖ్యంగా ఆసియా దేశాల కరెన్సీల విలువలు పడిపోవడం మొదలైంది. దీని ఫలితంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ మోతాదులో మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఇలా ద్రవ్యోల్బణం పెరిగిపోవడం వలన ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోతోంది. అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆర్థికమాంద్య ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. చమురుకు కొరత ఏర్పడినందువలన ఎరువుల ఉత్పత్తి తగ్గిపోయింది. దాంతో ఆ ఎరువుల కొరత ఏర్పడింది. దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటోంది. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో దుర్భర పరిస్థితుల మధ్య శ్రామిక ప్రజానీకం చిక్కుకుపోతున్నారు. ఇలా ట్రంప్ సాధించిన ఘనతలకు ఇవన్నీ నిదర్శనాలుగా చెప్పుకోవాలి. ఈ సంక్షోభానికి దారి తీసిన చట్టవిరుద్ధమైన, అనైతికమైన యుద్ధానికి ముగింపు తాత్కాలికం కారాదు. శాశ్వతంగా యుద్ధాన్ని ముగించేందుకు బేషరతుగా ట్రంప్ అడుగులు వేయాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు చాలా చిన్న విషయమే అయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత స్థాయిలో ప్రభావం చూపడం చూస్తున్నాం. ఎందుకంటే చమురు చుట్టే అన్నీ పెనవేసుకుని ఉన్నాయి. సామ్రాజ్యవాద విస్తరణ, ఆక్రమణ యత్నాలకు ప్రధాన కారణం ముడిపదార్థాల మీద అదుపు సంపాదిం చడమేనని ఇప్పుడు వేరుగా చెప్పాల్సిన పనిలేదు. వెనెజువెలా తరవాత ఇరాన్‌పై దాడి సులభంగా అవుతుందనుకున్న ట్రంప్‌కు ఇదొక పెద్ద షాక్. ఇకముందు ప్రపంచ దేశాలపై దాడులు చేస్తే ఆయా దేశాలు ఎదురుదాడికి సిద్ధంగా ఉంటాయని ట్రంప్ బుద్ధి తెచ్చుకోవాలి. ప్రస్తుత పరిణామాలు ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. ప్రపంచ చమురు ఉత్పత్తుల్లో-ముడి చమురు మాత్రమే కాక దాని నుంచి వచ్చే వివిధ ఉత్పత్తులన్నీ కలుపుకుని-20 శాతం మాత్రమే హార్ముజ్ జల సంధి ద్వారా రవాణా అవుతుంది. రవాణాకు ఆటంకం ఏర్పడింది. ఇంత చిన్న విషయానికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షోభం తలెత్తిందంటే చమురు వంటి ముడిసరుకు ఎటువంటి కీలక పాత్ర పోషిస్తోందో బోధపడుతోంది. అంత కీలకమైన పాత్ర పోషించగలగడానికి కారణం చమురు విశ్వవ్యాప్త వాణిజ్య వస్తువు కావడమే అని గుర్తించాలి. అది ఆర్థిక ఇబ్బందులను సృష్టించగలిగే అవకాశం ఎక్కువగా కలిగి ఉంది. దాని ధర పెరగడం వలన కలిగే ద్రవ్యోల్బణ ప్రభావం అంతే తీవ్రంగా ఉంటుంది. ముడి చమురు ధరలో 10 శాతం పెరుగుదల ఉంటే కలిగే ప్రభావం తక్కువగా ఉంటుంది. ముడిచమురు ధరలో వచ్చే మార్పు ఆర్థిక వ్యవస్థ మీద ఇంతటి తీవ్ర ప్రభావాన్ని కలిగించగలదని ఈ నెల రోజుల్లో మనకు అనుభవంలోకి వచ్చింది.డాలర్ విలువ ముడిచమురు విలువతో ముడిపడిపోయి వుంది. అందుకే డాలర్ ఆధిపత్యం కొనసాగేందుకు అమెరికా డాలర్లను ముద్రించి విడుదల చేస్తోంది.



ఆ డాలర్లను స్వీకరించడానికి, వాటి విలువను అంగీకరించడానికి ప్రపంచం కూడా సుముఖంగానే ఉంది. అందుచేత ఇప్పుడు ప్రపంచం అంతా డాలర్లు ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో డాలర్ ప్రమాణం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి దాపురిస్తే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచ స్థిరత్వమే ప్రమాదంలో పడుతుంది. అందుచేత చమురు-డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం మరింత కీలకంగా మారింది. అలా నిలబెట్టుకోడానికే చమురును ఉత్పత్తి చేసే దేశాల మీద రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది. అందుకే దాడులుకు తెగిస్తోంది. ముడి చమురుపై పెత్తనం కోసం చేస్తున్న యుద్ధంగా దీనిని యూడాలి. ఇరాన్‌లో ప్రభుత్వాన్ని గద్దె దించేసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనన్న ధీమాతో అమెరికా ఇరాన్ మీద దాడికి దిగింది. అయతుల్లా ఆలీ ఖమేనీతో సహా ఇరాన్ ఉన్నతాధికారులను అంతం చేసి,ఇరాన్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని, అందుకు ఇజ్రాయిల్‌ను వాడుకోవాలని అమెరికా చూసింది. తన డాలర్ సర్వాధిపత్యాన్ని మరింత బలపరుచుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా చేసిన ఈ ప్రయత్నం బెడిసి కొట్టిందనే చెప్పాలి. అయితే ప్రపంచం మాత్రం మూల్యం చెల్లించుకుంది. ఇప్పటికైనా ట్రంప్ కళ్లు తెరవాలి. యుద్ధోన్మాదం నుంచి బయటపడాలి.

# యుద్ధ విరమణతో మార్కెట్లకు జోష్

• భారీ లాభాల్లో ప్రారంభం అయిన దేశీయ సూచీలు




**న్యూఢిల్లీ,ఏప్రిల్8:** ఇరాన్‌పై రెండు వారాల పాటు దాడులు చేయబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం అంతర్జాతీయ మార్కెట్లలో ఫుల్ జోష్ తీసుకొచ్చింది. మరోవైపు అంతర్జాతీయంగా చమురు ధరలు కూడా భారీగా దిగి వచ్చాయి. ఈ నేపథ్యంలో దేశీయ సూచీలు కూడా భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ బలపడింది. సెన్సెక్స్, నిఫ్టీ మూడు శాతానికి పైగా లాభంతో ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం దాదాపు అన్ని రంగాలూ లాభాల్లోనే కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (74,616)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 2500 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ జోరు కొనసాగుతోంది. చాలా రోజుల తర్వాత 77 వేల మార్క్ దాటింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 2670 పాయింట్ల లాభంతో 77,286 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా లాభాల బాటలోనే సాగుతోంది. ప్రస్తుతం 777 పాయింట్ల నష్టంతో 23,900 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో అశోక్ లేలాండ్, ప్రెస్టీజ్ ఎస్టేట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మదర్సన్, ఎల్ అండ్ టీ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . ఆయిల్ ఇండియా, నాల్కో, ఓఎన్‌జీసీ, కోల్ ఇండియా, సన్ ఫార్మ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1843 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 2473 పాయింట్ల లాభంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి




# ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం

**15 రోజుల సీజ్‌ఫైర్**

**ప్రకటించిన ట్రంప్**

**హర్మూజ్‌పై సుంకాలు విధింపును**

**సమర్థించుకున్న ఇరాన్**





**వాషింగ్టన్,ఏప్రిల్8:** గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ -అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ది ట్రూత్'లో వరుస పోస్టులు పెడుతున్నారు. తాజాగా, 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుంటున్నాయి. హార్ముజ్ జలసంధిలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సహకరిస్తాం' అని రాసుకొచ్చారు. అమెరికా సీజ్ ఫైర్ నిర్ణయానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు తెలిపింది. లెబనాన్ విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా దేశాల మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం జరిగినా కూడా హార్ముజ్ విషయంలో ఇరాన్ మాత్రం వెనక్కు తగ్గటం లేదు. ఇప్పటికీ ఇరాన్ నియంత్రణలోనే హార్ముజ్ జలసంధి ఉంది. హార్ముజ్‌లో షిప్పుల నుంచి ఇరాన్ భారీ మొత్తంలో టోల్ వసూలు చేస్తోంది. టోల్ ఫీజు ఆదాయాన్ని పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని అంటోంది. పాకిస్థాన్ ప్రధాని సూచనల మేరకే గడువును పొడిగించినట్టు ట్రంప్ తెలిపారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించడం వెనుక చైనా కీలక పాత్ర పోషించిందని వార్తలు వస్తున్నాయి. 'కాల్పుల విరమణపై చర్చలు జరపడానికి టెహ్రాన్‌ను ఒప్పించడంలో చైనా ప్రమేయం ఉందా' అని విలేకరులు ప్రశ్నించినపుడు 'అవుననే అనుకుంటున్నా. నేను కూడా విన్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో చైనా పర్యటనకు ట్రంప్ వెళ్లబోతున్నారు. ఆ సమయం లోపునే ఈ యుద్ధం ముగిసిపోవాలని చైనా భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, టర్కీ, ఈజిప్టు వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌ను శాంతి మార్గం వైపు నడిపించడంలో చైనా నిశబ్దంగా పని చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇరాన్ యుద్ధంలో బీజింగ్ పాత్రపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా జారీ చేయలేదు. నిజానికి ఈ యుద్ధం ఆగడం చైనాకు కూడా చాలా కీలకం. ఎందుకంటే చైనాకు ఇరాన్ ప్రధాన ఆయిల్ సరఫరాదారు. హార్ముజ్ జలసంధి మూసి వేసి ఉండడం చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే శాంతి చర్చల విషయమై చైనా అధికారులు నేరుగా ఇరాన్ నాయకులతోనే సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. ఏదేమైనా, భవిష్యత్తులో ప్రపంచ రాజకీయాల్లో చైనా ప్రభావం మరింత పెరుగుతుందనేందుకు ఈ పరిణామం కీలక సంకేతం.

# ఇరాన్ నుంచి సురక్షితంగా వీడండి

• భారత ప్రజలకు కేంద్రం అడ్వయిజరీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్8:** ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం మరోసారి అడ్వైజరీ జారీ చేసింది. వెంటనే ఆ దేశం నుంచి బయటపడాలని సూచించింది. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా.. ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావొద్దని పౌరులను హెచ్చరించింది. అలాగే కొన్ని హెల్ప్‌లైన్ నంబర్లను షేర్ చేసింది. ఇరాన్-అమెరికా (ఎనజీని-జాం) రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ కావడం గమనార్హం. నిన్న రాత్రి కూడా కేంద్ర విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. ఇళ్లల్లోనే ఉండాలని, అన్ని విద్యుత్, సైనిక స్థావరాలు, బహుళ అంతస్తుల భవనాలకు దూరంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం యుద్ధం తాత్కాలికంగా ఆగడంతో స్వదేశానికి రావాలనుకునేవారికి ఇదొక అవకాశంగా మారింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులకు ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. అవసరమైతే భారత రాయబార కార్యాలయం సహాయం తీసుకోవాలని తెలిపింది. తాము సూచించిన మార్గాల్లో మాత్రమే దేశాన్ని వీడాలని ఎంబసీ ఆదేశించింది. ఎంబసీని సంప్రదించకుండా.. పర్మిషన్ తీసుకోకుండా అంతర్జాతీయ సరిహద్దుల వద్దకు వెళ్లరాదని హెచ్చరించింది. ఈ మేరకు ఎంబసీ బుధవారం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఏప్రిల్ 8 ని ప్రతిజ్ఞ దినంగా పాటించాలని నిరసన ప్రదర్శన నిర్వహించిన ఐఎఫ్టియు కొక్కు సారంగపాణి




**ఇల్లందు న్యూస్ :-** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏప్రిల్ 8న ప్రతిజ్ఞ దినంగా పాటించాలని కోరుతూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు కొక్కు సారంగపాణి, రాష్ట్ర సహా య కార్యదర్శి ఎం డి రాసుద్దీన్ మాట్లాడుతూ

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేసే వరకు పోరాటం కొనసాగిస్తామని భగత్ సింగ్,బట్కేశ్వర్ దత్ ల స్ఫూర్తితో పోరాడుదామని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏప్రిల్ 8న ప్రతిజ్ఞ దినంగా పాటించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టి యు)జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఇల్లెందు బుగ్గవాగు సమీపంలోని భగత్ సింగ్ సెంటర్లో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలతో నిరసన తెలిపి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగిందన్నారు.1929 ఏప్రిల్ 8న బ్రిటిష్ పార్లమెంటులో షహిద్ భగత్ సింగ్, ట్కేశ్వర్ దత్తులు పొగబాంబులు వేశారని,బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దేశంలో కార్మిక పోరాటాలను, ప్రజాపోరాటాలను అణిచివేసేందుకు నిర్బంధ చట్టాలను ప్రవేశపెట్టిన సందర్భంగా బాంబులను విసిరి బ్రిటిష్ వారిని గడగడలాడించారని అన్నారు.నేడు దేశంలో నరేంద్ర మోడీ సర్కార్ పిడికెడు మంది కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం,పెట్టుబడిదారుల సంపద పెంపు కోసం 50కోట్లమంది కార్మికుల రక్త మాంసాలను దోచి పెట్టేందుకు 29కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చారని విమర్శించారు.కామ్రేడ్స్ షహీద్ భగత్ సింగ్, బట్కేశ్వర్ దత్తుల స్ఫూర్తితో కార్మికవర్గం లేబర్ కోడ్ లను రద్దుచేసే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కొప్పుల శ్రీనివాస్,నరాటి వెంకన్న,రామిశెట్టి నరసిం హారావు, తొగర సామెల్,పల్లి సుధాకర్,బి.లాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ న్యాయవాది దంతాల ఆనంద్ జన్మదిన వేడుకలు



**ఇల్లందు న్యూస్ :-**ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది దంతాల ఆనంద్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కేక్ కట్ చేసి న్యాయవాది ఆనందుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ ఆనంద్ న్యాయ వృత్తిలో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని కొనియాడారు. వారు ఎన్నో ప్రజాతంత్ర సంస్థలకు సలహాదారులు గాను లీగల్ అడ్వైజర్ గాను సేవలందిస్తున్నారు. వారు అనేక సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఇల్లందు బార్ అసోసియేషన్ సభ్యుల సెల్ ఫోన్ వివరాలను నియోజకవర్గ ముఖ్యుల అధికారుల సెల్ ఫోన్ నెంబర్లను ప్రింట్ చేయించి నియోజకవర్గం అందరికీ పంపించేయడం అభినందనీయమని సీనియర్ న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, ఏపీపీ నర్సింగ్ అనిల్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

అనంతరం సహచర న్యాయవాదులు ఆనంద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయనకు న్యాయవృత్తిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మంచినీళ్లు మహాప్రభో అని అడిగిన కరుణించని అధికారులు మన్యం మోహన్ రావు

- శాశ్వత మంచినీటి కష్టాలు తీర్చాలని సర్పంచ్ కు వినతి
- ట్యాంకర్ ద్వారా నీటి సరఫరాకు సర్పంచ్ లావణ్య హామీ



**ఇల్లందు న్యూస్ :-** ఇల్లందు మండలం సీఎస్పీ బస్తీ గ్రామపంచాయతీ పరిధిలో రాజీవ్ నగర్ గ్రామ శివారులో ఉన్న దేవులపల్లి యాకయ్య నగర్ బస్తీ వాసులకు మంచినీటి కష్టాలు తీర్చాలని మంచినీళ్ల కోసం పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా గాని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దేవులపల్లి యాకయ్య నగర్ కు శాశ్వత మంచినీటి కష్టాలు తీర్చాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సీఎస్పీ బస్తి గ్రామపంచాయతీ సర్పంచ్ కు లావణ్య కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం ఇల్లందు మండల కార్యదర్శి వర్గ సభ్యులు మన్యం మోహన్ రావు మాట్లాడుతూ అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదు గాని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా గాని అధికారులు మంచినీటి సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వేసవికాలం వస్తే మంచినీటి కష్టాలు తీవ్రతరం అవుతున్నాయని తక్షణమే యుద్ధ ప్రతిపాదికన శాశ్వత మంచినీటి కష్టాలు తీర్చే విధంగా అధికారులు చొరవ చూపాలని గ్రామపంచాయతీ సర్పంచ్ అధికారులతో మాట్లాడి ప్రజల దాహార్తి తీర్చే విధంగా ప్రజలకు సహకరించాలని కోరారు. దేవులపల్లి యాకయ్య నగర్ ను ఇళ్ల స్థలాలు లేని పేదలు ఏర్పాటు చేసుకొని 8 సంవత్సరాలు గడుస్తున్నా గాని నేటికీ కనీసం త్రాగునీటిని అందించడంలో అధికారుల విఫల మయ్యారని అన్నారు. ఇవే కాకుండా దేవులపల్లి యాకయ్య నగర్ కు మౌలిక సౌకర్యాలు కల్పించాలని సర్పంచ్ ను కోరడం జరిఒది. ఈ వినతి పత్రం ఇచ్చిన అనంతరం స్పందించిన సర్పంచ్ లావణ్య ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతానికి మంచినీటి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తామని సమస్యల పరిష్కారం కు అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ని ఇచ్చారు.ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం నాయకులు దేవు లపల్లి యాకయ్య నగర్ వాసులు గడ్డం వెంకన్న, సంతోష, నిల రాణి, కోటమ్మ, భవాని, వైకుంఠం, వెంకటేశ్వర్లు, పద్మ, మంగ, జమీల,సతీష్,హేమ్లీ, కౌసల్య,సరిత, మోనికా తదితరులు పాల్గొన్నారు.

# పోటు రంగారావుపై దేశద్రోహ కేసు విచారణకు రమ్మనడం సిగ్గుచేటు నాయిని రాజు



**ఇల్లందు న్యూస్:-** సిపిఐ ఎంఎల్ ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై దేశద్రోహ కేసు ( ఎన్ఐఏ ) విచారణకు రమ్మని పిలవడం సిగ్గుచేటు అని సిపిఐ ఎంఎల్ ప్రజాపందాల జిల్లా సహాయ కార్యదర్శి నాయని రాజు అన్నారు. బుధవారం ఎల్లన్న భవనంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పందా ముఖ్యుల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు పాల్గొని మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం, తన రహస్య ఏజెండాను అమలు చేస్తుందని దేశంలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినటువంటి వాళ్ళని జైల్లో పెట్టడం ఈ దేశంలో ప్రశ్నించే గొంతుకులను లేకుండా చేయటం అందుకు బిజెపి ప్రభుత్వం తన జేబు సంస్థలైనటువంటి ఎన్ఐఏ లాంటి సంస్థలను ఉపయోగించుకుంటుందని నాయిని రాజు సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామిక దేశమేన అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన అనేకమంది, మేధావులను ప్రజా నాయకులను విప్లవకారులను జర్నలిస్టులను, హత్యలను చేయించడం జైళ్లల్లో పెట్టడం బిజెపి ప్రభుత్వానికి రివాజుగా మారిందన్నారు. ఈ పద్ధతిని మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని వెంటనే రాష్ట్ర పార్టీ కార్యదర్శి రంగారావు మీద అక్రమంగా ఎన్ఐఏ కేసు మోపి విచారణకు రమ్మనే, తప్పుడు నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ సహాయ కార్యదర్శి రేస్ బోస్ ఏఐయుకేస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, టియు సిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొన్నారు.

# ఇల్లందు ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్ వెంటనే ఏర్పాటు చేయాలని జిల్లా దిశా కమిటీ సమావేశంలో కోరిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య





**ఇల్లందు న్యూస్ :-**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షించేందుకు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన జరిగింది. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తో పాటు జిల్లా శాసనసభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ సిహెచ్ హాస్పిటల్ ఉన్నదని ఈ హాస్పిటల్ పరిధిలో గుండాల,ఆలపల్లి, టేకులపల్లి, ఇల్లందు, కామే పెల్లి, కారేపల్లి, గార్ల బయ్యారం ఎనిమిది మండలాల పరిధిలో నిరుపేద ఆదివాసీలు బంజారా లు ఉన్నారని ఈ ఆస్పత్రి లో ఆంబులెన్స్ సౌకర్యం లేకపోవడం వల్ల ఆదివాసి, బంజారా ప్రజలు మేలైన వైద్యానికి సుదూర ప్రాంతాలకు పోలేక ఖర్చులను భరించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని కోరం కనకయ్య తెలిపారు. ఇటీవల యాక్సిడెంట్ లు జరగాయని, ప్రభుత్వ అంబులెన్స్ లేకపోవడం వల్ల ప్రైవేటు అంబులెన్స్ వారు ఇది అదునుగా భావించి అధిక మొత్తంలో చార్జ్ చేస్తున్నారని ఈ ఆర్థిక ఇబ్బందులను భరించలేక అప్పులు చేసుకొని పోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఇట్లాంటి స్థితిలో 8 మండలాల పరిధిలో ఉన్న ఈ ఆసుపత్రిలో అంబులెన్స్ సౌకర్యం లేకపోవడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని గత కలెక్టర్కు సంబంధిత అధికారులకు తెలిపినప్పటికీ ఫలితం శూన్యం అయిందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, అధికారులు స్పందించి తక్షణం ఇల్లందు సిహెచ్ఇ ఆస్పత్రికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ప్రజలకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరచాలని, ప్రతి పథకం లబ్ధిదారులకు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.సమావేశంలో ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డేనియల్ పాల్గొని, పథకాల అమలుకు సంబంధించి పలు సూచనలు చేసి, అధికారులతో చర్చించారు.

# నోటి దుర్వాసనతో నలుగురిలో ఇబ్బందిగా ఉందా అయితే రోజూ ఉదయాన్నే ఈ పని చేయండి



మీరు ఎంత శుభ్రత పాటించినా, రోజూ ఉదయాన్నే శుభ్రంగా బ్రష్ చేసుకుంటున్నా నోటి నుంచి దుర్వాసన వస్తున్నదా..? ఈ సమస్య మీ ఒక్కరిదే కాదు. చాలా మందిని ఈ సమస్య వేధిస్తున్నది. మన నోటి దుర్వాసన కారణంగా ఎదుటి వ్యక్తులు మనకు దూరంగా ఉండి మట్లాడుతారు. ఇది మనకు అవమానంగా, సిగ్గుగా అనిపిస్తుంది. మరి ఇలాంటి సమస్య ఉండకూడదంటే మీరు కొన్ని చిట్కాలు పాటించాలి. దాంతో నోటి దుర్వాసన సమస్య నుంచి మీరు సులభంగా బయటపడవచ్చు.పుష్కలంగా నీళ్లు తాగాలినోటి దుర్వాసన సమస్య వేధిస్తున్నట్లయితే ఆ సమస్య పరిష్కారం కోసం రోజూ పుష్కలంగా నీళ్లు త్రాగాలి. నీళు ఎక్కువగా తాగి మూత్ర విసర్జన చేస్తుండటం ద్వారా కడుపులోని మలినాలు తొలగిపోతాయి. దాంతో నోటి నుంచి దుర్వాసన రాకుండా ఉంటుంది.లవంగం నమలాలిఉదయం బ్రష్ చేయగానే ఒక గ్లాస్ నీళ్లు తాగాలి. ఆ తర్వాత ఒక లవంగం నోట్లో వేసుకుని నమలాలి. ఇలా చేయడంవల్ల కూడా నోటి దుర్వాసన దూరమవుతుంది. అంతేకాదు ఉదయాన్నే ఖాళీ కడుపుతో లవంగాలను నమలడంవల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి.

# పిండి పదార్థాలను తినడం పూర్తిగా మానేస్తే ఏమవుతుంది..

కార్బోహైడ్రేట్లు శరీరానికి ప్రధాన శక్తి వనరు. రోజువారీ పనులను చేయడానికి అవసరమైన ఎనర్జీని ఇవే అందిస్తాయి. వీటిని తీసుకున్నప్పుడు అవి మొదట జీర్ణవ్యవస్థలో విచ్ఛిన్నమై గ్లూకోజ్‌గా మారి రక్తంలో కలుస్తాయి. దీనినే బ్లడ్ షుగర్ అని అంటారు. తర్వాత శరీరం ఇన్సులిన్‌ను విడుదల చేసి ఆ గ్లూకోజ్‌ను కణాలకు చేరవేసి శక్తిగా ఉపయోగిస్తుంది. అదనంగా ఉన్న గ్లూకోజ్‌ను కాలేయం, కండరాల్లో నిల్వ చేస్తుంది. అవి కూడా నిండిపోయినప్పుడు, మిగిలిన గ్లూకోజ్‌ను కొవ్వుగా మారుస్తుంది. అందువల్ల పిండి పదార్థాలను అధికంగా తీసుకుంటే బ్లడ్ షుగర్ పెరగడం, ఫ్యాట్ నిల్వ కావడం జరుగుతుంది. ఈ కారణాలతోనే చాలా మంది కార్బ్స్ (పిండి పదార్థాలు) తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే కార్బ్స్‌ను పూర్తిగా మానేయడం లేదా చాలా తక్కువగా తీసుకోవడం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు చూపే అవకాశం ఉంది. శరీరం తక్షణ గ్లూకోజ్‌పై ఆధారపడటం నుంచి కొవ్వును శక్తిగా ఉపయోగించే విధానానికి మారుతుంది. ఈ మార్పు వల్ల కొన్ని లాభాలు ఉన్నప్పటికీ, కొన్ని దుష్ప్రభావాలు కూడా కనిపించవచ్చని వైద్యులు చెబుతున్నారు.శరీరంలోని శక్తి నిల్వ గ్లైకోజెన్..కాలేయం, కండరాల్లో కార్బోహైడ్రేట్లు గ్లైకోజెన్ రూపంలో నిల్వ ఉంటాయి. ప్రతి గ్రాము గ్లైకోజెన్‌తో సుమారు మూడు గ్రాముల నీరు కూడా నిల్వ ఉంటుంది. కార్బ్స్ తగ్గించినప్పుడు ఈ నిల్వలు ఒకటి నుంచి రెండు రోజుల్లో తగ్గిపోతాయి. దీనివల్ల మొదట బరువు త్వరగా తగ్గినట్లుగా అనిపిస్తుంది. కానీ ఇది నీటి కోత కారణంగా జరుగుతుంది. నీటి లోపం వల్ల డీహైడ్రేషన్ వచ్చే ప్రమాదం ఉంది. అలాగే ఈ దశలో ఎనర్జీ కూడా తగ్గుతుంది. గ్లైకోజెన్ నిల్వలు తగ్గిన తర్వాత శరీరం కొవ్వు నుంచి కీటోన్స్‌ను ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది. దీనిని కీటోసిస్ అంటారు. ఈ దశలో శరీరం కొవ్వును ప్రధాన శక్తిగా ఉపయోగిస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అయితే ప్రారంభంలో కీటో ఫ్లూ అని పిలిచే లక్షణాలు కనిపిస్తాయి. అలసట, మలబద్ధకం, నిద్రలేమి వంటి సమస్యలు వస్తాయి. మెదడు ఎక్కువగా గ్లూకోజ్‌ను ఉపయోగిస్తుంది. కానీ కార్బ్స్ తగ్గించినప్పుడు మొదటి వారంలో ఏకాగ్రత లోపం, మతిమరుపు, చిరాకు వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనినే బ్రెయిన్ ఫాగ్ అంటారు. అయితే రెండు వారాల తర్వాత శరీరం కీటోన్స్‌ను సరిగ్గా వినియోగించడం నేర్చుకుంటుంది. దీంతో మళ్లీ మెదడు పనితీరు మెరుగవుతుంది.ఈ సమస్యలు వచ్చే అవకాశం..కార్బ్స్ తగ్గించడం వల్ల బ్లడ్ షుగర్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇన్సులిన్ సున్నితత్వం



మెరుగవుతుంది. దీనివల్ల ఆకలి తగ్గి, స్వీట్ తినాలనే కోరిక కూడా తగ్గుతుంది. దీర్ఘకాలంలో డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. అయితే గ్లైకోజెన్ తగ్గడం వల్ల నీరు, ఎలక్ట్రోలైట్స్ కూడా తగ్గిపోతాయి. దీంతో కండరాల్లో నొప్పులు, ముడుచుకోవడం, క్రాంప్స్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా రాత్రిపూట లేదా వ్యాయామం సమయంలో ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. అందుకే పొటాషియం, మెగ్నీషియం ఉన్న ఆహారం తీసుకోవడం అవసరం. ఇక కార్బ్స్ తగ్గించడం వల్ల ఇన్సులిన్ స్థాయిలు తగ్గి, ౖాజూూ వంటి సమస్యల్లో కొంత ఉపశమనం లభిస్తుంది. అయితే ఒక్కసారిగా కార్బ్స్‌ను ఎక్కువగా తగ్గిస్తే కార్టిసోల్ పెరిగి ఒత్తిడి పెరగవచ్చు. దీని ప్రభావంగా జుట్టు రాలడం, నిద్ర సమస్యలు రావచ్చు. థైరాయిడ్ పనితీరు కూడా కొంత మందగించవచ్చు. కార్బోహైడ్రేట్స్ ను తగ్గించడం మంచిదే అయినప్పటికీ వీటిని పూర్తిగా మానేయడం కన్నా సమతుల్యంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# బంగారు నగల కోసమే వృద్ధురాలి హత్య

**– వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి శ్రీనివాస్**






**పరిగి ఏప్రిల్ 9 :** మహిళా హత్య కేసును చేదించిన పోలీసులు, బంగారు నగల కోసం పథకం ప్రకారమే హత్య చేసినట్టు పోలీసుల విచారంలో ఒప్పుకున్న నిందితులు, కేసుకు సంబంధించి పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి శ్రీనివాస్, హత్యకు సంబంధించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. కుల్కచర్ల మండలం బండ వెల్కిచర్ల గ్రామానికి చెందిన కొత్త బావి వెంకటమ్మ, ఏప్రిల్ 4న బ్యాంకు పని ఉందని చెప్పి వెళ్లిన వెంకటమ్మ, మరుసటి రోజు అయినా ఇంటికి రాకపోవడంతో గండేడ్ మండలం పగిడ్యాల గ్రామానికి చెందిన మృతురాలు, వెంకటమ్మ, కూతురు బాసనిపల్లి, లక్ష్మి, ఏప్రిల్ 5న కుల్కచర్ల పోలీస్ స్టేషన్ లో, తన తల్లి వెంకటమ్మ కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. మిస్సింగ్ కేస్ నమోదు చేసుకున్న ఎస్సై రమేష్ కుమార్, దర్యాప్తులో భాగంగా వివిధ కోణాల్లో విచారించిన పోలీసులకు బండవెల్లికిచెర్ల, గ్రామానికి చెందిన చీపిరి మంజుల, ఆమె భర్త బీరయ్య, కామునిపల్లి, గ్రామానికి చెందిన వారి బంధువు, కోడిగంటి అరుణ్ కుమార్, లు పథకం ప్రకారం కుల్కచర్ల కు వచ్చిన వెంకటమ్మ, ను వెంబడించి ఆమెతో మాట మాట కలిపి మద్యం తాగించి మండల కేంద్రం నుండి తిరుమలపూర్ గ్రామ సమీపంలోని అడవి ప్రాంతానికి తీసుకువెళ్లి వెంకటమ్మ, గొంతుకు చున్నీతో బిగించి హత్య చేసినట్టు నిందితులు ఒప్పుకున్నారని డిఎస్పి తెలిపారు అనంతరం ఆమె ఒంటిపై ఉన్న బంగారు నగలు వెండి కడియాలు కాళ్ల పట్టిలు తీసుకొని వెంకటమ్మ, మృతదేహాన్ని గుండ్ల మధ్యలో వేసి మృతురాలిపై పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడినుండి పరారైనట్టు విచారణలో ఒప్పుకోవడం జరిగిందన్నారు. మృతురాలు ఒంటిపై ఉన్న బంగారు వెండి ఆభరణాలు, సెల్ ఫోన్లు, కాముని పల్లి, గ్రామంలో దాచిపెట్టడం జరిగిందన్నారు. దాచిపెట్టిన బంగారు వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు, నమోదు చేసి రిమాండ్, కు తరలించినట్టు డిఎస్పి శ్రీనివాస్ తెలిపారు. వెను వెంటనే కేసు, ను చేదించిన పరిగి సీఐ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ రమేష్ కుమార్, రైటర్ శంకరయ్య, సీసీటీఎన్ఎస్ రైటర్ రాఘవేందర్, పీసీలు భూపాల్ రెడ్డి, శివ, గోపాల్, మొగులయ్య,హెచ్జీ లను అభినందించారు.

# విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మె




**– పీస్ రేట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి..**

**– విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ**

**వికారాబాద్ ఏప్రిల్ 9 :** విధులు బహిష్కరించి సమ్మె చేపట్టిన విద్యు త్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ, బుధవారం వికారాబాద్ డివిజన్ కార్యా లయం ముందు నిరవధిక సమ్మె నిర్వహి ంచా రు. ఈ సందర్భంగా విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ, చైర్మన్ మహేష్ , కన్వీనర్ బుచ్చి రెడ్డి మాట్లాడుతూ.. తమ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె విరమణ చేసేది లేదని వారు ప్రభుత్వానికి, యజమాన్యానికి హెచ్చరించారు. విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం యజమాన్యం మొండి వైఖరి విడి ఆర్టిజన్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలన్నారు. విద్యుత్ సంస్థలో గత 20 సంవత్సరాల నుంచి వెట్టి చాకిరి చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను ప్రభుత్వం, యజమాన్యం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కార్మికుందరికి విద్యుత్ శాఖలో ఒకే సంస్థ ఒకే రూల్స్ ఉంటుంది కానీ మన విద్యుత్ శాఖలో మాత్రం చట్టానికి విరుద్ధంగా రెండు రూల్స్ ప్రైవేటు సెక్టార్ లో ఉన్నటువంటి 1947 బ్రిటిష్ కాలం నాటి చట్టం స్టాండింగ్ ఆర్డర్ అమలు చేసి ఆర్టిజన్ కార్మికులకు అన్యాయం చేశారని వారు తెలిపారు. విద్యుత్ సంస్థలో సుమారు 8 సంవత్సరాలు గడుస్తున్నది ఆర్టిజన్ కార్మికులు కన్వర్షన్ చేయలేదని, ఇప్పటివరకు ప్రమోషన్ కూడా ఇవ్వకుండా ఆర్టిజన్ కార్మికుల ఇబ్బందులకు గురి చేసు న్నారన్నరు .తెలంగాణ ఇంక్రిమెంటు, 24 గంటల ఇంక్రిమెంట్ గాని అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురిచేస్తూ చాలీచాలని వేత నాలతో ఆర్థికంగా నష్టపోతున్నామన్నారు. కావున విద్యుత్ సంస్థ లో పనిచేస్తున్న కార్మికుల ందరికీ ఒకే రూల్స్ అది ఏపీఎస్ఈబి రూలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మి కులకు ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపజేయాలనీ, విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ చేయాలనీ, కార్మికులందరినీ రెగ్యులర్ చేసి ఒకే రూల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల్లో జీఓ నెం.11 ప్రకారం పీస్ రేట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలనీ, వెంటనే 2026 పీఆర్సీ అమలు చేయాలన్నారు . నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రమాదాలను లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులకు విద్యుత్ సంస్థ యజమాన్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేసిన వినతులను యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ,అక్తర్ అలి, బాల్ రాజు, సుబన్, వెంకటయ్య ,అశోక్, కిరణ్, సురేష్ , దేవమ్మ, వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ పార్క్ మాకొద్దు..

**– తహసిల్దార్ కు రైతుల వినతి**



**పరిగి ఏప్రిల్ 9 :** ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం మా అనుమతి లేకుండా దౌర్జన్యంగా మా వ్యవసాయ భూములు తీసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నోటీసులను వ్యతిరేకిస్తూ.. గ్రామ రైతులందరు. ఏకగ్రీవంగా ఇండస్ట్రియల్ పార్క్ మాకు వద్దని తీర్మానించించడం జరిగింది. భూసేకరణకు ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని వికారాబాద్ జిల్లా దోమ మండల తహసిల్దార్, కు వినతి పత్రం అందజేసిన బట్ల చందారం గ్రామ రైతులు, అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. 237 ఎకరాల వ్యవసాయ భూములు తీసుకొని పరిశ్రమలకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతున్నది. మా ప్రాణాలు పోయినా మా భూములు ఇచ్చేది లేదంటూ.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై రైతులు మండిపడ్డారు. మా పట్ట భూముల పోతే మేము రోడ్డున పడతామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎప్పుడు ఏ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు పేరిట భూ సేకరణ పిడుగు పడుతుందోనని రైతులు కంటి మీద కునుకులేకుండా ఆందోళన చెందుతున్నరన్నారు. కాగా ఇవేవో మారుమూల ప్రాంతాల్లో ఉన్న భూములు కావు. సరిగ్గా శంషాబాద్-లగచర్ల రేడియల్ రోడ్డుకు సమీపంలోని భూములు కావడంతో అభివృద్ధి ఫలాలను అనుభవించాల్సిన రైతులు, ఇప్పుడు బజారున పడే దుస్థితి నెలకొన్నదంటూ.. రైతులు, వాపోయారు. ఉన్న కాస్త భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. ఇప్పుడు కంపెనీల పేరుతో మాకు ఉన్న కాస్త భూమిని తీసుకొని మా పొట్ట కొట్టకండి అంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలేష్, వర్ల ఆంజనేయులు, కే బాలయ్య, సార కృష్ణయ్య, గొల్ల లక్ష్మయ్య, గొల్ల శివకుమార్, కావలి శ్రీనివాస్, సారా చెన్నయ్య, సూరారం కృష్ణయ్య, గొల్ల తిమ్మయ్య. గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధిపై నిర్లక్ష్యం తగదు..

**– కబ్జాకు గురైన ఆలయ భూములపై**

**– ఆలయ ధర్మకర్త స్పందించాలి..**

**– బిజెపి రాష్ట్ర నాయకులు శరత్ కుమార్ రెడ్డి**



**పరిగి ఏప్రిల్ 9 :** పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా ఆలయాలన్నీటికి తాత ముత్తాతల నుండి ధర్మకర్తలగా ఉంటున్నాము అని చెప్పుకుంటున్న సిద్ధాంతి పార్థసారథి, కి ఆలయ భూములు ఎలా కబ్జాకు గురయ్యాయి ఎవరు కబ్జా చేశారు. అనే విషయం ఆలయ ధర్మకర్తగా సిద్ధాంతి పార్థసారథి, కి తెలియదా, ఓ ధర్మకర్తగా ఆలయ భూములను కాపాడవలసిన బాధ్యత మీకు లేదా.. మీకు తెలియకుండా ఆలయ భూములు కబ్జాకు ఎలా గురయ్యాయో పరిగి ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, కేఎస్ఆర్ టెస్ట్ చైర్మన్ కే శరత్ కుమార్ రెడ్డి, నూతనంగా శ్రీ సంజీవ స్వామి ఆలయాన్ని నిర్మించి అభివృద్ధి, చెయ్యాలని గత కొన్ని రోజుల నుండి నిరసన తెలిపిన జిల్లా కలెక్టర్, కి వినతి పత్రం అందజేసిన ఎలాంటి ఫలితం లేకపోయిందని వికారాబాద్ జిల్లా దోమ మండలం దొంగఎనికే పల్లి, గ్రామస్థులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ.. శ్రీ సంజీవ స్వామి, ఆలయ ఆధీనంలో కోట్ల రూపాయలు, విలువ చేసే 104 ఎకరాల మాన్యం భూములు ఉన్నాయి. పరిగి పట్టణంలో 383 సర్వే నెంబర్ లో గల 9 ఎకరాల 18 గుంటల భూమి, తో పాటు పూడూరు మండలం చెన్ గోముల్, గ్రామంలో 311, 312 సర్వే నెంబర్,లో గల భూమి 2017 లో కబ్జాకు గురయ్యాయి. ఈ భూమి అంతా కబ్జాకు ఎలా గురైంది. ఎవరు కబ్జా చేశారో. ధర్మ కర్త, అని చెప్పుకునే పార్థ సారధి, కి తెలియదా కబ్జాకు గురైన భూములపై కబ్జా చేసిన వారిపై చర్యలేవి ఓ ధర్మకర్తగా పార్థసారథి ఎందుకు మాట్లాడటం లేదో గ్రామస్తులకు సమాధానం చెప్పాలంటూ..శరత్ కుమార్ రెడ్డి, డిమాండ్ చేశారు.

**– భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి..**

శ్రీ సంజివ స్వామి, దేవాలయ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కే. శరత్ కుమార్ రెడ్డి, కోరారు. ఆలయ ధర్మ కర్తగా వ్యవహరిస్తున్న పార్థసారథి, పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, దేవాలయాన్ని ఏ విధంగా అయితే అభివృద్ధి చేశారో దొంగ ఎనికె పల్లి, సంజీవ స్వామి, దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేయాలన్నారు. ఈ ఆలయాల ఆధీనంలో ఉన్నటువంటి భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని అట్టి భూములను ఆలయ ఆధీనంలో పొందుపరచాలని శరత్ కుమార్ రెడ్డి, తెలిపారు. దొంగ ఎనికేపల్లి, గ్రామస్తులతో పాటు ప్రజా సంఘాలు హిందువులు, అందరూ గుడి నిర్మాణం కొరకు కృషి చేయాలని మీడియా ద్వారా గుడి ధర్మకర్తలకు సంబంధిత దేవా దాయ శాఖ, అధికారులకు తెలిసే విధంగా గొంతు చీల్చు కుంటున్న అధికారులు, పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదు. అందరు గుర్తు పెట్టుకోండి శ్రీ సంజీవ స్వామి దేవాలయం నిర్మాణ విషయంలో మీరు ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే.. దొంగ ఎన్నికల పల్లి గ్రామ ప్రజలు అండగా ఉంటూ.. గ్రామస్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు గుడి నిర్మాణం చేపట్టేంతవరకు ఉద్యమం చేపడతామని శరత్ కుమార్ రెడ్డి, హెచ్చరించారు.

# జుట్టు రాలడం తగ్గి ఒత్తుగా, దృఢంగా పెరగాలని కోరుకుంటున్నారా..



మెరిసే, దట్టమైన, పొడవైన జుట్టు కోసం సహజ మార్గాలు వెతుకుతున్నారా? అయితే పోషకాహార నిపుణులు సహజ చికిత్సలు, పురాతన ఆయుర్వేద పద్ధతులు మంచి ఫలితాలు ఇస్తాయని చెబుతున్నారు. ఆయుర్వేద రహస్యాలను మళ్లీ అనుసరించడం ద్వారా, సరైన పోషకాహారం తీసుకుంటూ జుట్టు రాలడం తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు. అలాగే సులభంగా ఇంట్లోనే పాటించగల కొన్ని చిట్కాలను కూడా వారు సూచిస్తున్నారు. మెరిసే, అందమైన జుట్టు కోసం ఇంట్లో పాటించగలిగే కొన్ని చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఉసిరికాయ జ్యూస్, నట్స్..ఆమ్లా (ఉసిరికాయ)లో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి జుట్టు కుదుళ్లను బలపరచడం, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడం, హెయిర్ ఫాల్ తగ్గించడం వంటి ప్రయోజనాలు ఇస్తాయి. అదనంగా తల చర్మాన్ని శు భ్రంగా ఉంచి, డాంద్రఫ్ తగ్గించడంలో, ముందస్తు తెల్ల జుట్టును నివారించడంలో సహాయపడతాయి. ఆమ్లాను జ్యూస్ రూపంలో తీసుకోవచ్చు లేదా ఆయిల్/మాస్క్‌గా ఉపయోగించవచ్చు. అలాగే బాదం, ఆక్రోట్స్ వంటి డ్రైఫ్రూట్స్‌ను రాత్రంతా నానబెట్టి తీసుకుంటే అవి సులభంగా జీర్ణమవుతాయి. వీటిలో ఉన్న విటమిన్ ఇ, బయోటిన్, హెల్తీ ఫ్యాట్స్ జుట్టుకు అవసరమైన పోషణను అందిస్తాయి. రోజుకు 5-7 నానబెట్టిన బాదం తినడం వల్ల జుట్టు బలంగా, మెరిసేలా మారుతుంది.

ఉల్లిపాయ రసం..అదే విధంగా ఉల్లిపాయ వాసన ఘాటుగా ఉన్నప్పటికీ జుట్టు పెరుగుదలలో ఇది సహాయపడుతుంది. ఇందులో ఉన్న యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీమైక్రోబియల్ గుణాలు తల చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఉల్లిపాయ రసాన్ని నేరుగా తలకు రాయడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. ఇవే కాకుండా వేడి నూనెతో తలకు మసాజ్ చేయడం ఒక పాత సంప్రదాయం. ఇది రక్త ప్రసరణను మెరుగుపరచి, తల చర్మాన్ని తేమగా ఉంచి, జుట్టు మూలాలను బలపరుస్తుంది. కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల్, బాదం నూనె వంటి నూనెలను స్వల్పంగా వేడి చేసి మెల్లగా మసాజ్ చేయడం ఉత్తమం. ఈ నాలుగు సులభమైన చిట్కాలను రోజువారీ జీవితంలో పాటిస్తే, క్రమంగా జుట్టు ఆరోగ్యం మెరుగై, దట్టంగా, మెరిసేలా మారే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# శాకాహారులకు సమృద్ధిగా ప్రోటీన్లను అందించే అద్భుతమైన ఆహారం.. రోజూ తింటే ఎంతో మేలు..



శాకాహారులు సరిపడా ప్రోటీన్‌తో పాటు ఇతర ముఖ్యమైన పోషకాలను పొందడం కొన్నిసార్లు సవాలుగా మారుతుంది. ఈ నేపథ్యంలో హెంప్ సీడ్స్ ప్రయోజనాలను అందిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. చిన్నగా కనిపించే ఈ విత్తనాలు శాకాహార ఆహారాన్ని సమృద్ధిగా మార్చగల శక్తి కలిగి ఉన్నాయని వారు చెబుతున్నారు. ప్రతిరోజూ ఒక స్పూన్ మాత్రమే తీసుకున్నా శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. హెంప్ సీడ్స్ ను తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.ప్రోటీన్లు సమృద్ధిగా..హెంప్ సీడ్స్ సంపూర్ణ ప్రోటీన్ వనరు. వీటిలో శరీరానికి అవసరమైన తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. అందువల్ల ప్రోటీన్ లోపం ఎదుర్కొనే శాకాహారులకు ఇవి ఉత్తమ ఎంపిక. వీటిని పొడి రూపంలో తీసుకుంటే బేకింగ్ ఐటమ్స్, సిరియల్స్, స్మూతీస్‌లో సులభంగా కలుపుకోవచ్చని సూచిస్తున్నారు. ప్రోటీన్ మాత్రమే కాకుండా ఈ సీడ్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా సమృ ద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా ఒమెగా-3, ఒమె గా-6 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపులను తగ్గించ డంలో, మెదడు ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో, జ్ఞాపకశక్తి, దృష్టి కేంద్రీకరణ పెంపులో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. పరిమిత మోతాదులో హెంప్ సీడ్స్ ను తీసుకోవడం వల్ల మెమొరీ, ఫోకస్, మానసిక చురుకుదనం మెరుగవుతాయని కూడా పేర్కొంటున్నారు. అదనంగా ఈ విత్తనాలు విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడం, మెటబాలిజం నియంత్రణ, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయ పడతాయి.అనేక విధాలుగా తీసుకోవచ్చు..ముఖ్యంగా హెంప్ సీడ్స్ సులభంగా జీర్ణమవుతాయి. ఇతర ప్లాంట్ ప్రోటీన్ వనరులతో పోలిస్తే వీటిలోని పోషకాలు శరీరానికి త్వరగా అందుతాయి. ఈ సీడ్స్‌ను రోజువారీ ఆహారంలో చేర్చడం చాలా సులభం. సలాడ్స్‌లో కలపడం, స్మూతీస్‌లో బ్లెండ్ చేయడం, పెరుగు లేదా ముస్లీ, పొర్రిడ్జ్‌లో జోడించడం వంటి పద్ధతుల్లో తీసుకోవచ్చు. వీటి రుచి తేలికపాటి నట్ ఫ్లేవర్‌లా ఉండటం వల్ల ఇతర ఆహారాలతో బాగా కలిసిపోతుంది. ఇతర సూపర్ ఫుడ్స్‌తో పోలిస్తే హెంప్ సీడ్స్ అంతగా ప్రాచుర్యం పొందకపోయినా, వాటిని నిర్లక్ష్యం చేయకూడదని నిపుణులు సూచిస్తున్నారు. రోజుకు ఒక టేబుల్ స్పూన్ తీసుకుంటేనే వాటి పూర్తి ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్లాంట్-బేస్డ్ డైట్‌ను అనుసరించే వారు ప్రోటీన్, ముఖ్యమైన ఫ్యాటీ ఆమ్లాల కోసం హెంప్ సీడ్స్‌ను ఆహారంలో చేర్చుకోవడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సర్వం శివమయం అని నిరూపించిన అవ్వయ్యార్- ఆ పుణ్యగాథ మీకు తెలుసా



సర్వాంతర్యామి అయిన పరమేశ్వరుడు ఈ విశ్వమంతా వ్యాప్తి చెంది ఉన్నాడు. చూసే దృష్టి ఉండాలి కానీ పరమేశ్వరుడు లేని చోటు ఈ భూమిపై ఉండదు. కృత యుగంలో భక్త ప్రహ్లాదుని మాట నిజం చేయడానికి హిరణ్య కశ్యపుడు ఎక్కడ విష్ణువును చూపించమని అడుగుతాడో అని శ్రీమన్నారాయణుడు అణువణువునా వ్యాపించి తన భక్తుడైన ప్రహ్లాదుని రక్షించి హిరణ్య కశ్యపుని సంహరించాడు. అలాగే మహాశివరాత్రి రోజు బ్రహ్మ విష్ణువుల కలహాన్ని తీర్చడానికి పరమేశ్వరుడు లింగరూపంలో విశ్వమంతా వ్యాపించాడు. అందుకే మన సనాతన ధర్మం సృష్టిలో ప్రతి అణువులో భగవంతుని చూడాలని బోధించింది. ఈ విధంగా శివుడు సర్వాంతర్యామి అని రుజువు చేసే ఒక శివ భక్తురాలు గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**పరమశివుని భక్తురాలు అవ్వయ్యార్!**

శివమహాపురాణంలో నంది, శృంగి భృంగీలతో పాటు అనేకమంది శివ భక్తుల కథలు కూడా ఉన్నాయి. అలాంటి ఓ శివ భక్తురాలు అవ్వయ్యార్! ఈమె వృద్ధురాలు. అవ్వయ్యార్ చిన్నతనం నుంచి పరమశివుని పై అపారమైన భక్తి విశ్వాసాలు కలిగి ఉండేది. శివుని సేవించడంలోనే తన జీవితాన్ని ధన్యం చేసుకున్న మహాశివ భక్తురాలు. ప్రతి నిత్యం శివుని పూజించనిదే పచ్చి మంచినీళ్లు కూడా తాగేది కాదు. ఇలా తన జీవితమంతా శివుని సేవలో గడిపి చివరకు ఒక పుణ్యదినం రోజు తనువు చాలించింది.

**కైలాస ప్రాప్తి పొందిన అవ్వయ్యార్!**

అవ్వయ్యార్ భక్తికి మెచ్చి గణపతి ఆమెను సశరీరంగా కైలాసానికి తీసుకెళతాడు. అవ్వయ్యార్ కడు వృద్ధురాలు కావడం వల్ల వయసుతో వచ్చిన కాళ్ల నొప్పులతో కాళ్లు మడచి కూర్చోలేక కైలాసనాథుడు శంకరునికి ఎదురుగా కాళ్లు చాపి కూర్చుంది.

**చిన్నబుచ్చుకున్న పార్వతి**

శివునికి ఎదురుగా కాళ్లు చాపి కూర్చున్న అవ్వయ్యార్?ను చూసి పరమేశ్వరుని పక్కనే ఉన్న పార్వతీదేవికి మనసు చివుక్కుమంది. అలా కూర్చోవడం అపరాధం కదా అనే భావంతో అవ్వకు ఒకసారి చెప్పి చూడమని తన పతిని కోరింది. అప్పుడు శివుడు 'అమ్మో! ఆమె పరమ భక్తురాలు. ఆమెనేమీ అనకూడదు!' అని సూచించాడు. శివుని చెప్పినదానితో పరమేశ్వరి సంతృప్తి చెందలేదు. అవ్వయ్యార్ చేస్తున్న ఈ అమర్యాదను సహించలేక చెలికత్తెకు చెప్పి చూసింది.

**శివుడు లేని చోటెక్కడ!**

పార్వతి ఆదేశం మేరకు చెలికత్తె అవ్వను సమీపించి 'అవ్వా! కాళ్లు ఈశ్వరుని వైపునకు పెట్టకు' అంది. అప్పుడు ఆ వృద్ధురాలు'అలాగా అమ్మా! ఈశ్వరుడు లేని చోటెక్కడ చెప్పు. కాళ్లు అటు వైపు పెట్టుకుంటాను' అంటూ పక్కకు తిప్పుకుందట!. ఆశ్చర్యకరంగా పరమేశ్వరుడు ఆ వైపునకు తిరిగాడు. వెంటనే అవ్వయ్యార్ కాళ్లు మరోవైపుకు తిప్పితే శివుడు అటే తిరిగాడు. ఇక అవ్వయ్యార్ కాళ్లు ఎటు తిప్పితే అటు శంకరుడు తిరగాల్సివచ్చింది.

**పార్వతికి సత్యాన్ని వివరించిన శివుడు**

అలా తిరుగుతూ పరమేశ్వరుడు పార్వతీ దేవి వైపు చూసి 'నేను చెబితే విన్నావు కాదు! ఆమె నన్ను ఎలా తిప్పుతున్నదో చూడు. అందుకే నేను నోరు మెదపకు అన్నాను. నేను ఎల్లప్పుడూ భక్తులకు వశుడనై ఉంటానని నీకు తెలుసు కదా!' అన్నాడు.

**అవ్వయ్యార్ భక్తికి చలించిన పార్వతి**

అప్పుడు పార్వతీదేవి 'అవ్వా! నన్ను క్షమించు' అని ప్రార్ధించింది. అయినా శివుడు లేని చోటు ఈ విశ్వంలో ఎక్కడైనా ఉందా? అన్నింటా ఆయనే! ఈ సంగతి తెలిసి కూడా నిన్ను అనవసరంగా ఇబ్బంది పెట్టాను. నీలాంటి మహాభక్తులకు శివుడు ఎప్పుడు వశమై ఉంటాడు. నేనే నీ భక్తిని (ఈ విశ్వంలో ఎక్కడైనా ఉందా అన్నింటా గహించలేకపోయాను'పార్వతి అవ్వయ్యార్ భక్తిని ంది.

**సందేహాలు పటాపంచలు**

సాధారణంగా మనం ఇంట్లో చేసే నిత్య పూజలో దీపం ఎటు పెట్టాలి? పూజ ఏ దిక్కున చేయాలి? ఏ దిక్కున పూజా మందిరం ఉంటే శుభం కలుగుతుంది అని అనేక సందేహాలతో గందరగోళానికి గురవుతూ ఉంటాం. కానీ సర్వాంతర్యామి అయిన శివుడు అన్ని చోట్ల ఉన్నాడని గ్రహించడమే అసలైన శివ భక్తి! శివపూజలో కావాల్సింది అపారమైన భక్తి విశ్వాసాలు మాత్రమే కానీ ఆడంబరాలు కాదని అవ్వయ్యార్ కథ మనకు తెలుపుతోంది. శివమహాపురాణంలో ఉన్న ఈ అవ్వయ్యార్ కథను ఆదర్శంగా తీసుకుని శివభక్తిని పెంచుకుందాం. శివుని అనుగ్రహానికి పాత్రులవుదాం. ఓం నమఃశివాయ!

**ముఖ్య గమనిక** : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా వ్యక్తిగత విషయం.

# పూలు పెట్టుకుంటే "తుమ్ములు" వస్తున్నాయా? - ఈ విషయం మీరు తప్పక తెలుసుకోవాల్సిందే!



ఎండా కాలం అంటే మండే ఎండలు, ఉక్కిరిబిక్కిరి చేసే ఉక్కపోతలే మాత్రమే కాదు! వేసవి అంటే సన్నజాజులు, గులాబీలు, సంపెంగల సందడి కూడా. ఈ కాలంలో మల్లెలు విరగబూస్తాయి. బజారుల్లో ఎక్కడ చూసినా కనిపిస్తాయి. ఇవన్నీ స్వచ్ఛమైనవనే అనుకుంటే పొరపాటే. ఈ తాజాదనం వెనక ప్రమాదం దాగి ఉందంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

ఇప్పుడు బజారులో ఎక్కడ చూసినా పూలే. వాటిని చూసి ఇంటికి తెచ్చుకుంటాం. ఫ్రిజ్?లో నిల్వ చేస్తాం. మామూలుగా అయితే తెచ్చిన రోజు సాయంత్రానికో, ఉదయానికో అవి వాడిపోతాయి. కానీ, ఇప్పుడు వస్తున్న పూలు ఒకటి కాదు, రెండు రోజులైనా వాడిపోవడం లేదు. ఎందుకిలా జరుగుతోంది? తరచి చూస్తే పూల తొడిమెలో రంగుల ఆచ్ఛాదన, మరింతగా పరిశీలిస్తే తాజాగా ఉన్నా, వినియోగించే వారికి కొన్ని రకాల చర్మ, ఆరోగ్య సమస్యలు వస్తాయంటున్నారు నిపుణులు. కాబట్టి, వీటిని కొనేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.డిగ్రీ చదివినా బ్యాంకులో ఫాం నింపడం రావడం లేదా? - ఏమేం నేర్పించాలో తెలుసా?ఎందుకిలా చేస్తున్నారు? పూలు వాడిపోకుండా, వాడిపోయినా వన్నె తగ్గకుండా ఉండేందుకు వ్యాపారస్థులు వాటిపై వివిధ రకాల రసాయనాలను పిచికారీ చేస్తున్నారు. కోత నుంచి పూలను మార్కెట్?కు తరలించడం వరకు దాదాపు మూడు రోజుల సమయం పడుతుంది. అంత వరకు వాటిని ఐస్? పెట్టెల్లో వాటిని నిల్వ చేస్తున్నారు.

నల్లబడకుండా నీలం రంగులు, వాడిపోకుండా అల్యూమినియం సల్ఫేట్, సిల్వర్ నైట్రేట్, ఫార్మాలిన్, సిట్రిక్ యాసిడ్, సింథటిక్ రంగులు ఉపయోగిస్తున్నారు.

సాధారణంగా కొమ్మల నుంచి తెంపిన ఈ క్రమంలో కాపర్ సల్ఫేట్ నీటిలో ముంచిన మల్లెపూలు పెట్టుకోవడం వల్ల చర్మానికి చికాకు, దద్దుర్లు, దురద, చర్మం ఎరుపు, వాపు వంటి సమస్యలకు దారితీస్తుందంటున్నారు. అలాగే, కొంత మందికి కళ్ల సమస్యలు, వాటి వాసన పీల్చితే శ్వాసకోశ సంబంధ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇంకొందరికి తుమ్ములు ఇతర సమస్యలు వస్తుంటాయి. అలాంటపుడు వాటికి దూరంగా ఉండాలని సలహా ఇస్తున్నారుపూలు ఒకటి లేదా రెండు రోజుల్లో వాడిపోతాయి. రసాయనాల పిచికారీతో నాలుగు రోజుల వరకు తాజాగా కనిపిస్తాయని బజారులో విక్రయించే వారు చెబుతున్నారు.

వాడితే ఏమవుతుంది? : రసాయనాలు చల్లిన పూలను తాకితే చర్మంపై ఎలర్జీలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో కాపర్ సల్ఫేట్ నీటిలో ముంచిన మల్లెపూలు పెట్టుకోవడం వల్ల చర్మానికి చికాకు, దద్దుర్లు, దురద, చర్మం ఎరుపు, వాపు వంటి సమస్యలకు దారితీస్తుందంటున్నారు. అలాగే, కొంత మందికి కళ్ల సమస్యలు, వాటి వాసన పీల్చితే శ్వాసకోశ సంబంధ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇంకొందరికి తుమ్ములు ఇతర సమస్యలు వస్తుంటాయి. అలాంటపుడు వాటికి దూరంగా ఉండాలని సలహా ఇస్తున్నారు.

ఏం చేయాలి :బజారులో కొనుగోలు చేసిన పూలను మాలలు, దండలుగా కట్టే ముందు మంచి నీటిలో కొద్దిసేపు నిల్వ ఉంచి తీసి ఆరబెట్టాలి. దీనివల్ల రసాయనాలు, రంగుల ప్రభావం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.

పరిచయం లేని వ్యక్తుల వద్ద పూలు కొనుగోలు చేస్తే నేరుగా ముక్కు వద్ద ఉంచి వాసన పీల్చొద్దట.

రైతుల నుంచి స్వచ్ఛమైన పూలు సేకరిస్తే వాటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచడానికి సంప్రదాయ పద్ధతులు పాటించాలని సలహా ఇస్తున్నారు.

ఒక లీటరు నీటికి ఒక చెంచా చక్కెర, రెండు చెంచాల నిమ్మరసం కలిపి కొద్ది సేపు ఆ నీటిలో ఉంచడం ద్వారా మల్లెపూలు తాజాగా ఉంటాయని సూచిస్తున్నారు.

# సీలియన్ 7 'ఫస్ట్ యానివర్సరీ ఎడిషన్' లాంఛ్- బుకింగ్‌లు ప్రారంభం



ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ దీణ ఇండియా తన 'దీణ సీల్' మోడల్ మొదటి వార్షికోత్సవ ఎడిషన్ (?ను భారతదేశంలో విడుదల చేసింది. భారత మార్కెట్లో ఈ సంస్థకు చెందిన అగ్రశ్రేణి ఎలక్ట్రిక్ పెర్ఫార్మెన్స్ ాఖం ప్రవేశపెట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ ప్రత్యేక ఎడిషన్‌ను పరిచయం చేశారు. మార్కెట్లో దీని బుకింగ్?లు ప్రారంభమయాయి. ఆసక్తి ఉన్న కస్టమర్లు దేశంలోని డీలర్‌షిప్‌ల వద్ద రూ. 70,000 మొత్తాన్ని చెల్లించి దీనిని బుక్ చేసుకోవచ్చు.ఫస్ట్ యానివర్సరీ ఎడిషన్ ఆఫర్లు: వార్షికోత్సవ కార్యక్రమాలలో భాగంగా, కంపెనీ మొదటి 1,100 మంది వినియోగదారులకు అదనపు యాజమాన్య ప్రయోజనాలను అందిస్తోంది. వీటిలో ఉచిత 11 ఐెఔ హోమ్ ఛార్జర్ (ఇన్?స్టాలేషన్? సహా), అలాగే రెండేళ్ల పాటు ఉచిత సర్వీసు, నిర్వహణ సేవలు ఉన్నాయి. కంపెనీ అందిస్తున్న ఈ ప్రత్యేక ప్యాకేజీ కింద, లో-వోల్టేజ్ బ్యాటరీకి సంబంధించిన వారంటీని కూడా పొడిగించారు. ఈ బ్యాటరీ లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (సాంకేతికతపై ఆధారపడి పనిచేస్తుంది. దీని వారంటీ పరిధిని ప్రామాణికంగా ఉండే 6 సంవత్సరాలు లేదా 1,50,000 ఎఐ నుంచి 8 సంవత్సరాలు లేదా 1,50,000 ఎఐకు పెంచారు. కారు హై-వోల్టేజ్ బ్యాటరీకి వర్తించే ప్రామాణిక వారంటీ (8 సంవత్సరాలు లేదా 1,60,000 కి.మీ) మాత్రం యథాతథంగా కొనసాగుతుంది. ఏప్రిల్ 30, 2026 వరకు జరిగే బుకింగ్‌లకు మాత్రమే ఈ ప్రయోజనాలు వర్తిస్తాయని గమనించాలి.ఈ కారులో ఎలాంటి మార్పులు చేశారు?: ఈ 'యానివ్యకేజీ కింద, లో-వోల్టేజ్ బ్యాటరీకి సంబంధించిన వారంటీని కూడా పొడిగించారు. ఈ బ్యాటరీ లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (సాంకేతికతపై ఆధారపడి పనిచేస్తుంది. దీని వారంటీర్సరీ ఎడిషన్'లో 'ఖుష్ప్రదీశ్రీబవ' కలర్ ఇంటీరియర్ థీమ్?ను పొందుపరిచారు. ఇది కారు క్యాబిన్‌కు ఒక విశిష్ట శైలిని అందిస్తుంది. అదేసమయంలో ఈ ాసముద్ర-ప్రేరిత డిజైన్ ఫిలాసఫీకి కూడా కట్టుబడి ఉంటుంది.ఫీచర్లు, స్పెసిఫికేషన్లు: స్పెసిఫికేషన్ల విషయానికి వస్తే, దీణ సీలియన్ 7 కొత్త యానివర్సరీ ఎడిషన్, స్టాండర్డ్ మోడల్ మాదిరిగానే ఫీచర్లను ఉంది. ఇది అదే 82.56 బ్లేడ్ బ్యాటరీని ఉపయోగిస్తుంది. ప్రీమియం, పెర్ఫార్మెన్స్యకేజీ కింద, లో-వోల్టేజ్ బ్యాటరీకి సంబంధించిన వారంటీని కూడా పొడిగించారు. ఈ బ్యాటరీ లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (సాంకేతికతపై ఆధారపడి పనిచేస్తుంది. దీని వారంటీ అనే రెండు వేరియంట్లలో లభిస్తుంది.పెర్ఫార్మెన్స్ వేరియంట్ గురిచి మాట్లాడుకుంటే, ఇది 4.5 సెకన్లలో 0 నుంచి 100 ఏవేగాన్ని అందుకోగలదు. 542 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తుంది. అదే సమయంలో ప్రీమియం వేరియంట్ 6.7 సెకన్లలో 0--100 వేగాన్ని అందుకోగలదు. ఇది 567 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తుంది.ఈ ఇతర ఫీచర్లలో ఇంటెలిజెంట్ టార్క్ అడాప్టేషన్ కంట్రోల్ సెల్-టు-బాడీ ( టెక్నాలజీ ఉన్నాయి. ఇది బ్యాటరీ ప్యాక్‌ను నేరుగా వాహ నిర్మాణంలోకి అనుసంధానిస్తుంది, తద్వారా దాని నిర్మాణ దృఢత్వం, సామర్థ్యం రెండింటినీ మెరుగుపరు స్తుంది.ఇంటీరియర్ ఫీచర్లు: ఇది 15.6-అంగుళాల తిరిగే టచ్‌స్క్రీన్, క్విల్టెడ్ నాప్పా లెదర్ సీట్లు, 128-రంగుల యాంబియంట్ లైటింగ్, ఎలక్ట్రిక్ సన్‌షేడ్‌తో కూడిన పనోరమిక్ గ్లాస్ రూఫ్, 12-స్పీకర్ల డైనాడియో సౌండ్ సిస్టమ్, హీట్ అండ్ వెంటిలేషన్ సౌకర్యం కలిగిన సీట్లు, 50ఔవైర్‌లెస్ ఛార్జింగ్, వెహికల్-టు-లోడ్ ) సామర్థ్యం వంటి సదుపాయాలను అందిస్తుంది.

# ఆడి నుంచి మరో లగ్జరీ కారు- డిజైన్, ఫీచర్లపై ఓ లుక్కేద్దాం రండి!



లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి ఇండియా మార్కెట్లో తన సరికొత్త మోడల్ 'ఆడి ూ8'ను విడుదల చేసింది. ఈ కారును కంపెనీ రూ. 1.78 కోట్ల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో ప్రవేశపెట్టింది. ఈ కొత్త ఆడి ూ8, కంపెనీ అగ్రశ్రేణి 'ు8' శ్రేణిని మరింత విస్తరిస్తుంది.ఈ శ్రేణిలో ఇప్పటికే స్టాండర్డ్ ఆడిు8 (రూ. 1.13 కోట్లు), అత్యున్నత శ్రేణి ఆడి ూ ు8 (రూ. 2.34 కోట్లు) మోడళ్లు ఉన్నాయి. కొత్త ఆడి ూ8 ఈ రెండు మోడళ్ల మధ్య స్థానంలో నిలిచింది. ఇది స్టాండర్డ్ మోడల్‌తో పోలిస్తే మెరుగైన పనితీరును అందించడంతో పాటు, డిజైన్‌లోనూ కొన్ని సూక్ష్మమైన మార్పులను కలిగి ఉంది.కొత్త ఆడి ూ8 ఇంజిన్: ఈ కొత్త ూ8, 507 ఎఫ్ట్రజూ శక్తిని అందించే 4.0-లీటర్ ట్విన్-టర్బో ఎ8 పెట్రోల్ ఇంజిన్?ను కలిగి ఉంది. ఈ ఇంజిన్ 8-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. ఇది శక్తిని నాలుగు చక్రాలకు సరఫరా చేస్తుంది. ఇదే ఇంజిన్?ను ూ ు8 మోడల్‌లో కూడా ఉపయోగించారు. అయితే ఆ మోడల్‌లో దీన్ని మరింత అధిక శక్తిని ఉత్పత్తి చేసేలా ప్రత్యేకంగా ట్యూన్ చేశారు.మోడల్‌లో, ఇదే ఇంజిన్ 640 ఎఫ్ట్రజూ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. దీనికి భిన్నంగా, స్టాండర్డ్ ఆడి ు8 మోడల్‌లో 3.0-లీటర్ టర్బో-పెట్రోల్ ఎ6 ఇంజిన్ ఉంటుంది. ఇది 340 ఎఫ్ట్రజూ శక్తిని అందిస్తుంది. కొత్త ూ8 కేవలం 4.1 సెకన్లలోనే 0 నుంచి 100 ఎఐజూష్ట్ర వేగాన్ని అందుకోగలదని, అలాగే దీని టాప్ స్పీడ్ ఎలక్ట్రానిక్‌గా 250 ఎఐజూష్ట్రకు పరిమితం చేసినట్టు కంపెనీ పేర్కొంది.ఆడి ూ8 డిజైన్: డిజైన్ పరంగా ఈ కొత్త "ఆడి ూ8", రూపాన్ని నిలుపుకొంది. కానీ మరింత స్పోర్టీ స్టైలింగ్, బాడీ అంతటా సిల్వర్ డీటైలింగ్‌ను కలిగి ఉంది. ముందు భాగంలో, ఇది మరింత క్లిష్టమైన ప్యాటెర్న్, మందపాటి సరౌండ్‌తో కూడిన పెద్ద సింగిల్‌ఫ్రేమ్ గ్రిల్‌ను కలిగి ఉంది, దీనికి ఇరువైపులా పదునైన ాజుణ హెడ్‌ల్యాంప్‌లు ఉన్నాయి. దీని ముందు బంపర్‌పై కాంట్రాస్టింగ్ సిల్వర్ యాక్సెంట్‌లతో హైలైట్ చేసిన పెద్ద ఎయిర్ ఇన్‌టేక్‌లు ఉన్నాయి. ఇవి ఈ ాఖఎకి మరింత అగ్రెసివ్ రూపాన్ని అందిస్తాయి.కలర్ ఆప్షన్లు: ఈ కొత్త ఆడి ూ8 మొత్తం ఎనిమిది రంగుల ఆప్షన్‌లలో లభిస్తుంది. వాటిలో అస్కారి బ్లూ, మిథోస్ బ్లాక్, డేటోనా గ్రే, గ్లేసియర్ వైట్, చిల్లీ రెడ్, వైటోమో బ్లూ, శాటిలైట్ సిల్వర్, సఖీర్ గోల్డ్ ఉన్నాయి.కారు సైడ్ ప్రొఫైల్ విషయానికి వస్తే, దీని వాలుగా ఉండే రూఫ్‌లైన్, వెడల్పాటి వీల్ ఆర్చ్‌లను అలాగే ఉంచారు. అయితే 21-అంగుళాల మల్టీ-స్పోక్ అల్లాయ్ వీల్స్, ముందు ఫెండర్లపై 'హ' బ్యాడ్జింగ్‌తో ూ8 స్టాండర్డ్ మోడల్ నుంచి భిన్నంగా ఉంటుంది.విండో లైన్ చుట్టూ, వాహనం దిగువ భాగాలలో ఉన్న ముదురు రంగు ఎక్స్?టీరియర్ ఎలిమెంట్లు దీనిని స్టాండర్డ్ ు8 నుంచి మరింతగా వేరు చేస్తాయి. వెనుక వైపు, టెయిల్‌గేట్? చివరి వరకు వెడల్పాటి ాజుణ లైట్ బార్ విస్తరించి ఉంటుంది. అదనంగా, బంపర్‌లో డిఫ్యూజర్-స్టైల్ ఇన్సర్ట్‌తో పాటు నాలుగు ఎగ్జాస్ట్ అవుట్ లెట్‌లు ఉన్నాయి.ఆడి ూ8 ఇంటీరియ ర్: ఇంటీరియర్ విషయానికి వస్తే, ఇది ఆడి సుపరిచితమైన లేఅవుట్‌ను కలిగి ఉంది. దీని ప్రత్యేకత విశాలమైన, క్షితిజ సమాంతర డాష్‌బోర్డ్ డిజైన్. క్యాబిన్‌లో లెదర్, అల్కాంటారా అప్హోల్స్టరీ కలయికను ఉపయోగించారు. సీట్లు, స్టీరింగ్ వీల్ రెండింటిపైనా 'హ' బ్యాడ్జింగ్‌ను చూడవచ్చు. ఈ కొత్త ఆడి ూ8, కంపెనీకి చెందిన ట్విన్-స్క్రీన్ వీవీ× ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ప్రత్యేక 'హ' గ్రాఫిక్స్‌తో కూడిన 12.3-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లేతో వస్తుందిా హెడ్‌రెస్ట్‌లకు కూడా 'హ' బ్యాడ్జ్‌లు అతికించారు.

# బుమ్రానే వణికించిన వైభవ్ సూర్యవంశీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నిన్న రాత్రి జరిగిన రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ మ్యాచ్‌లో యువకెరటాలు సంచలనం సృష్టించారు. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్ విధ్వంసకర బ్యాటింగ్ చేశారు. సీనియర్ పేసర్లకు కూడా ఎలాంటి గౌరవం లేకుండా బౌండరీలు బాదేస్తూ అందర్నీ ఆశ్చర్యానికి గురిచేశారు. తొలుత వర్షం కారణంగా నిన్న ఐపీఎల్‌లో రాజస్థాన్, ముంబై మధ్య జరిగిన మ్యాచ్‌ను 11 ఓవర్లకు అంపైర్లు కుదించారు. ఈ మ్యాచ్‌లో 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ.. విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పుడు అతడి ప్రదర్శనపై తెగ చర్చ జరుగుతోంది. టీమ్‌ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లోనూ తొలి బంతికే వైభవ్ అవలీలగా సిక్సర్‌గా మరల్చడం పట్ల అందరి దృష్టిని ఆకర్షించాడు. తొలి బంతికే సిక్సర్ కొట్టిన విధానం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. గౌహతి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. బుమ్రా వేసిన తన మొదటి బంతిని ఎదుర్కొన్న సూర్యవంశీ ఏమాత్రం సంకోచించలేదు. అతను ఆరంభంలోనే ఒక స్లాట్ డెలివరీని అంచనా వేసి, దానిని లాంగ్-ఆన్ మీదుగా సిక్సర్‌గా మరల్చాడు. క్షణాల్లోనే ఆ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. టీమ్‌ఇండియా పేసర్ బుమ్రా ఏమాత్రం కనికరం లేకుండా ఆడిన తొలి ఇన్నింగ్స్ ఇదే అని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. వైభవ్ సూర్యవంశీ ప్రదర్శన రాజస్థాన్ రాయల్స్ జట్టు గెలుపులో కీలకంగా మారింది. రాజస్థాన్ ఓపెనర్లు యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ రన్‌రేట్‌ను భారీగా పెంచడంతో ఇద్దరూ కృషి చేశారు. అయితే బుమ్రా బౌలింగ్‌లో ఏకంగా రెండు సిక్సర్లు బాది సూర్యవంశీ ఆటతో అందర్నీ ఆకట్టుకున్నాడు. ఆ విధంగా బుమ్రా బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో ఏకంగా 12 పరుగుల రాబట్టాడు. అయితే వైభవ్ సూర్యవంశీ కేవలం 14 బంతుల్లో 39 పరుగులు రాబట్టాడు. అందులో 5 సిక్సర్లు, 1 ఫోర్ ఉంది. అయితే శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో లాంగ్‌ఆన్‌లో తిలక్ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయితే యశస్వి జైస్వాల్.. ఆడిన 32 బంతుల్లో 77 పరుగులు చేసి రాజస్థాన్ రాయల్స్ గెలుపులో కీలక మలుపుగా మారాడు. వీరిద్దరి భాగస్వామ్యం కేవలం 5 ఓవర్లలో 80 పరుగులు రాబట్టారు.

# ముంబయిపై రాజస్థాన్ ఘన విజయం



ఐపీఎల్ 2026లో భాగంగా జరిగిన కీలక మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ అద్భుత ప్రదర్శనతో ముంబయి ఇండియన్స్‌పై 27 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించినప్పటికీ, ఆటలో ఎక్కడా ఉత్కంఠ తగ్గలేదు. ముఖ్యంగా యువ ఓపెనర్లు యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ చేసిన విధ్వంసకర బ్యాటింగ్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. టాస్ గెలిచిన ముంబయి ఫీల్డింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ మొదటి బంతి నుంచే దాడి మొదలుపెట్టింది. యశస్వి జైస్వాల్ అసలు ఆగేలా కనిపించలేదు. తొలి ఓవర్లోనే అతను బౌలర్లపై విరుచుకుపడుతూ బౌండరీలు, సిక్సర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. దీపక్ చాహర్ వేసిన మొదటి ఓవర్లోనే 22 పరుగులు రావడం మ్యాచ్ మూడ్‌ను మార్చేసింది. ఇంకోవైపు వైభవ్ సూర్యవంశీ కూడా అదే దూకుడును కొనసాగించాడు. ముఖ్యంగా జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో అతను కొట్టిన భారీ సిక్సర్లు ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాయి. మూడో ఓవర్లో ట్రెంట్ బౌల్ట్‌కూ శిక్ష తప్పలేదు. ఇలా కేవలం మూడు ఓవర్లలోనే రాజస్థాన్ 58 పరుగులు సాధించడం విశేషం. ఈ జోడి తొలి వికెట్‌కు ఐదు ఓవర్లలోనే 80 పరుగులు జోడించడం మ్యాచ్‌లో కీలక మలుపు. అయితే ఆరవ ఓవర్లో సూర్యవంశీ ఔటవడంతో రాజస్థాన్ వేగం కొంత తగ్గింది. అయినప్పటికీ జైస్వాల్ మాత్రం తన దూకుడును తగ్గించలేదు. మరో ఎండ్‌లో పరాగ్ కొద్దిసేపు వేగంగా ఆడగా, జురెల్ త్వరగా ఔటయ్యాడు. చివర్లో హెట్‌మయర్ పెద్దగా ప్రభావం చూపలేకపోయినా జైస్వాల్ అద్భుత ఇన్నింగ్స్‌తో రాజస్థాన్ 11 ఓవర్లలో 150 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్యఛేదనకు దిగిన ముంబయి ఇండియన్స్‌కు ఆరంభం నుంచే షాక్‌లు తగిలాయి. తొలి ఓవర్లోనే రికెల్టన్ ఔటవడంతో ఒత్తిడి పెరిగింది. వెంటనే రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ కూడా తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరడంతో ముంబయి కష్టాల్లో పడింది. తర్వాతి దశలో కూడా పరిస్థితి మారలేదు. తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య వంటి కీలక బ్యాటర్లు కూడా పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. ముఖ్యంగా రవి బిష్ణోయ్ ఒకే ఓవర్లో హార్దిక్, తిలక్ వికెట్లు తీయడంతో మ్యాచ్ పూర్తిగా రాజస్థాన్ వైపు మొగ్గింది. మధ్యలో రూథర్‌ఫర్డ్, నమన్ ధీర్ కొంత పోరాటం చూపించినప్పటికీ, అది ఓటమి అంతరాన్ని తగ్గించడానికే పరిమితమైంది. చివరకు ముంబయి 11 ఓవర్లలో 123 పరుగులకే పరిమితమైంది. రాజస్థాన్ బౌలర్లలో నంద్రీ బర్గర్, రవి బిష్ణోయ్, సందీప్ శర్మ రెండేసి వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించారు. జోఫ్రా ఆర్చర్, తుషార్ దేశ్‌పాండే ఒక్కో వికెట్ సాధించారు. సమిష్టి బౌలింగ్‌తో ముంబయి బ్యాటింగ్‌ను కట్టడి చేయడంలో వారు విజయవంతమయ్యారు. మొత్తానికి ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ అన్ని విభాగాల్లో ఆధిపత్యం చాటింది. ముఖ్యంగా యువ ఆటగాళ్ల ప్రదర్శన జట్టుకు బలంగా మారింది. మరోవైపు ముంబయి ఇండియన్స్ టాప్ ఆర్డర్ విఫలం కావడం ఓటమికి ప్రధాన కారణమైంది.



# ఐపీఎల్‌ను వెంటాడుతున్న అకాల వర్షాలు..

ఐపీఎల్ 2026 సీజన్‌ను అకాల వర్షాలు వెంటాడుతున్నాయి. గత రెండు రోజులుగా వరుణుడు మ్యాచ్‌లకు ఆటంకం కలిగిస్తున్నాడు. సోమవారం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా టాస్ పడకుండానే రద్దైంది. ఇక మంగళవారం గౌహతి వేదికగా రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించాడు. దీంతో మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించారు. ఈ క్రమంలో ఇప్పుడు అందరి దృష్టి నేడు ఢిల్లీ వేదికగా జరగనున్న ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ పైనే పడింది. ఈ మ్యాచ్‌కు వాన దేవుడు ఆటంకం కలిగిస్తాడా..? ఢిల్లీలో ఈ రోజు వాతావరణం ఎలా ఉంటుంది అన్న దానిపైనే ఉంది. అక్యూవెదర్ ప్రకారం ఢిల్లీలో ఉదయం పూట వాతావరణం చాలా స్పష్టంగా ఉంటుంది. అయితే.. మధ్యాహ్నం మేఘావృతమై ఉంటుందని తెలిపింది. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే అవకాశం 51 శాతం ఉందని అంచనా వేసింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల మధ్య వర్షం పడే అవకాశం ఉంది. అయితే.. మ్యాచ్ జరిగే సమయం రాత్రి 7 గంటల నుంచి 11 గంటల వరకు ఎలాంటి వర్షం పడదని తెలిపింది. ఆకాశం నిర్మలంగా ఉంటుందని తెలిపింది. అయితే.. మధ్యాహ్నం పడిన వర్షం తరువాత మైదానాన్ని ఎంత త్వరగా సిద్ధం చేస్తారనే దానిపైనే పూర్తి మ్యాచ్ జరగనుందా..? ఓవర్లను కుదిస్తారా..? అన్నది ఆధారపడి ఉంది.

# వైభవ్ బ్యాటింగ్‌కు పిచ్చోడినయ్యా..

## - సూర్యవంశీపై పాండ్యా ప్రశంసల జల్లు



రాజస్థాన్ రాయల్స్ సిక్సర పిడుగు వైభవ్ సూర్యవంశీపై ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ప్రశంసల జల్లు కురిపించాడు. 15 ఏళ్ల వయసులోనే అతను ఆడుతున్న ఫియర్‌లెస్ గేమ్ చూసి పిచ్చోడినయ్యానని తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గౌహతి వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 27 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌ను చిత్తు చేసింది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన హార్దిక్ పాండ్యా.. తమ ఓటమికి చెత్త బౌలింగే కారణమని అంగీకరించాడు. పవర్ ప్లేలో ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయాలేకపోయామని తెలిపాడు. వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ ఆశ్చర్యానికి గురి చేసిందని చెప్పిన హార్దిక్.. భవిష్యత్తులో అతను ఇంతకంటే మెరుగ్గా రాణించాలని ఆకాంక్షించాడు. 'మా బౌలింగ్ వైఫల్యమే ఓటమికి కారణం. బ్యాటింగ్ ఏ మాత్రం కాదు. ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయలేకపోయాం. రాజస్థాన్ రాయల్స్ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ఈ ఓటమికి మా బౌలర్లు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. బౌలింగ్ యూనిట్‌గా మేం ఆశించిన స్థాయిలో రాణించలేదు. కానీ రాజస్థాన్ మాత్రం అద్భుతమైన క్రికెట్ ఆడింది. ఈ ఓటమికి బ్యాటింగ్ ఏ మాత్రం కారణం కాదు. ఈ ఓటమికి ఖచ్చితంగా మా బౌలింగ్ విభాగమే బాధ్యత వహించాలి. టీ20 క్రికెట్‌లో రెండు బంతులతో ఫలితం మారిపోతుంది. 27 పరుగుల తేడాతో ఓడిపోయామంటే.. ఐదు బంతులు మంచిగా వేయాల్సింది. అలా వేసి ఉంటే ఐదు సిక్సర్లు వచ్చేవి కావు. మేం సరైన బంతులు వేసి ఉంటే కచ్చితంగా ఈ మ్యాచ్ గెలిచేవాళ్లం. కానీ రాజస్థాన్ ఓపెనర్లు విధ్వంసకర బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను లాగేసుకున్నారు. ఆ తర్వాత మేం ఎంత ప్రయత్నించినా విజయం దక్కలేదు. 15 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ నిర్భయంగా ఆడటం చూసి షాకయ్యాను. ఈ మ్యాచ్‌కు సిద్ధమయ్యేటప్పుడు అతని గురించి మేం మాట్లాడుకున్నాం. అతను బ్యాటింగ్ చేసినా విధానం.. ఫియర్‌లెస్ గేమ్, షాట్ సెలెక్షన్ అద్భుతం.. అమోఘం. భవిష్యత్తులో అతను ఇంకా మెరుగ్గా రాణించాలని కోరుకుంటున్నాను. ఈ మ్యాచ్‌లో చేసిన తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకొని తదుపరి మ్యాచ్‌కు సిద్ధమవుతాం. రేపు ఉదయం సూర్యుడు ఉదయించినట్లే మేం కూడా పుంజుకుంటాం. మా తప్పులను సరిదిద్దుకొని ఆర్‌సీబీతో తదుపరి మ్యాచ్‌కు సిద్ధమవుతాం.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత ఓవర్లలో 3 వికెట్లకు 150 పరుగుల భారీ స్కోర్ చేసింది. యశస్వి జైస్వాల్(32 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 77 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. వైభవ్ సూర్యవంశీ(14 బంతుల్లో ఫోర్, 5 సిక్స్‌లతో 39) దూకుడుగా ఆడాడు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో అల్లా మొహమ్మద్ గజన్‌ఫర్(2/21) రెండు వికెట్లు తీయగా.. శార్దూల్ ఠాకూర్ ఒక వికెట్ పడగొట్టాడు.బుమ్రా, బౌల్ట్, హార్దిక్, దీపక్ చాహర్ తీవ్రంగా నిరాశపర్చారు. బుమ్రా బౌలింగ్‌లో తొలి మూడు బంతుల్లోనే వైభవ్ రెండు సిక్స్‌లు బాదడం విశేషం. అనంతరం ముంబై ఇండియన్స్ 11 ఓవర్లలో 7 వికెట్లకు 120 పరుగులే చేసి ఓటమిపాలైంది. షెర్ఫన్ రూథర్‌ఫోర్డ్(8 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 25), నమన్ ధీర్(12 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 25 నాటౌట్) మినహా అంతా విఫలమయ్యారు.

# సత్తా చాటుతున్న సందీప్ శర్మ



ఐపీఎల్ 2026లో ఉత్కంఠ మ్యాచ్ లు జరుగుతున్నాయి. కొంతమంది బ్యాటర్లు, మరికొంతమంది బౌలర్లు తమ సత్తా చాటుతూ అటు పరుగులు, ఇటు వికెట్లు కొల్లకొడుతున్నారు. ఈ క్రమంలో ఓ ప్లేయర్ మాత్రం తనమైన శైలిలో స్టార్ ప్లేయర్లకు వరుసగా షాక్ లు ఇస్తూ దూసుకెళ్తున్నాడు. ఈ 32 ఏళ్ల ప్లేయర్ వచ్చిన అవకాశాలను సక్రమంగా వినియోగించుకుంటూ కీలక మ్యాచ్ ల్లో వికెట్లు తీస్తూ సత్తా చాటుతున్నాడు. అయితే, ఈ ప్లేయర్ కు భారత జట్టు తరపున ఆడే అవకాశాలు చాలా తక్కువగా వచ్చాయి. కానీ, ఐపీఎల్ లో మాత్రం తన దూకుడు చూపిస్తూ స్టార్ ప్లేయర్లకు చుక్కలు చూపిస్తున్నాడు. ఈ ప్లేయర్ ఎవరో అని ఆలోచిస్తున్నారా.. ఆయన పేరు సందీప్ శర్మ.సందీప్ వర్మ ఇప్పటి వరకు ఐపీఎల్ లో మూడు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తంగా 140 మ్యాచ్ లు ఆడి 149 వికెట్లు పడగొట్టాడు. కాగా, ఈ వికెట్లలో చాలా వరకు స్టార్ ప్లేయర్లవే ఉండడం గమనార్హం. వాళ్ల వికెట్లు తీయడం సందీప్ శర్మకు వెన్నతో పెట్టిన విద్యలా మారింది.సందీప్ శర్మ తీసిన పెద్ద పేర్లలో విరాట్ కోహ్లీ ముందున్నాడు. ఐపీఎల్ లో అత్యధిక పరుగులు చేసిన విరాట్ కోహ్లీ పాలిట విలన్ లా మారాడు. ఆ తర్వాత లిస్ట్ లో రోహిత్ శర్మ, క్రిస్ గేల్, సూర్యకుమార్ యాదవ్ లుఉన్నారు. ఆ తర్వాత లిస్ట్ లో శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ వంటి ఆటగాళ్లు ఉన్నారు.విరాట్ కోహ్లీని 7 సార్లు పెవిలియన్ చేర్చిన సందీప్ శర్మ. ఆ తర్వాత రోహిత్ శర్మను 6సార్లు ఔట్ చేశాడు. ఇక క్రిస్ గేల్, సూర్యకుమార్ యాదవ్ లను నాలుగుసార్లు ఔట్ చేశాడు. శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ లను తలో మూడు సార్లు ఔట్ చేశాడు. అయితే, ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏంటంటే, సందీప్ శర్మ అత్యధికసార్లు ఔట్ చేసిన ఆటగాళ్లంతా టాప్ ఆర్డర్ లోనే ఉండడం గమనార్హం.

# ధోనీ రాకపై కోట్లాది మంది ఫ్యాన్స్ ఎదురుచూపు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న సీఎస్కే అభిమానులకు ధోనీ రాకపై నిరాశే ఎదురవుతోంది. ప్రస్తుత సీజన్లో జట్టు పేలవ ప్రదర్శన కనబరుస్తుండటంకో అందరి దృష్టంతా ఎంఎస్ ధోనీ ఫిట్‌నెస్‌పైనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ ధోనీ లభ్యత గురించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. గత 3 మ్యాచ్‌ల్లో వరుసగా ఓడిపోయిన సీఎస్కేకు ధోనీ లేకపోవడం పెద్ద లోటుగా కనిపిస్తోంది. 44 ఏళ్ల ఈ దిగ్గజ ఆటగాడు ఎప్పుడు మైదానంలోకి వస్తాడా అని కోట్లాది మంది ఫ్యాన్స్ ఆశగా ఎదురుచూస్తున్నారు.సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ధోనీ ఇంకా తన గాయం నుంచి పూర్తిగా కోలుకోలేదు. "ఎంఎస్ ధోనీ కోలుకునే ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది.. అయితే ధోనీ మైదానంలోకి వచ్చే ఖచ్చితమైన సమయాన్ని ఇప్పుడే చెప్పలేమని.. దీనికి మరికొన్ని రోజులు పట్టవచ్చని సీఎస్కే సీఈవో చెప్పుకొచ్చారు. ప్రీ-సీజన్ క్యాంపులో ధోనీ మోకాలికి గాయమైందని.. అందుకే ఆయన ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదని సమాచారం. సీఎస్కీ సీఈవో ప్రకటన ధోనీ రావడానికి మరింత ఆలస్యం కావచ్చని తెలుస్తోంది. ఇది సీఎస్కే అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది.ఎంఎస్ ధోనీ అందుబాటులో లేకపోయినప్పటికీ.. మరో కీలక ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్ రీఎంట్రీపై జట్టు ఆశాభావంతో ఉంది. దక్షిణాఫ్రికాకు చెందిన ఈ యువ బ్యాటర్ గాయం కారణంగా గత కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యాడు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పవన్ శిఖరంలా కనిపించారు

## కర్మయోగిని చూశాను: దర్శకుడు బాబీ

సినిమా రంగంలో రారాజుగా వెలిగినా, నేడు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నా.. పవన్ కల్యాణ్ వ్యక్తిత్వంలో ఎలాంటి మార్పు రాలేదని ప్రముఖ దర్శకుడు బాబీ కితాబునిచ్చారు.

ఎక్స్ వేదికగా బాబీ స్పందిస్తూ... "ఆయన్ని కలవడానికి వెళుతున్నప్పుడు నాలో చిన్న ఉద్వేగం... గతంలో ఆయనతో పనిచేసిన టైములో అప్పుడే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన వ్యక్తి. కానీ ఇప్పుడు... ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్. నేను వెళ్ళేసరికి చిరునవ్వులు చిందిస్తున్న ఒక ఋషిలా కనిపించారు... రాజకీయాల్లో తమ ఆస్తుల్ని పెంచుకున్న వ్యక్తుల గురించి విన్నాం, చూశాం... కానీ అన్ని సౌకర్యాలని వదులుకొని నమ్మిన సిద్ధాంతం కోసం బతుకుతున్న ఆయన నాకు ఒక శిఖరంలా కనిపించారు.

అక్కడ ఉన్నంత సేపు ఆయన నాపై చూపించిన ప్రేమకు ఫిదా అయిపోయాను. చివరగా ఒక్క మాట చెబుతున్నాను... జ్ఞానం కోసం రాజభోగాలు వదిలేసి అడవులు పట్టిన బుద్ధుడిని మనం చరిత్రలో చదువుకున్నాం. జనం కోసం తన సుఖాలన్నీ వదులుకొని నిరంతరం శ్రమిస్తున్న కర్మయోగిని ఇవాళ చూశాను" అని ప్రశంసించారు.





# నా జీవితంలో ఒక బ్రేకప్ ఉంది

## : కృతి శెట్టి

'ఉప్పెన' బ్యూటీ కృతి శెట్టి, 'లవ్ టుడే' ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ జంటగా నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' (రా.×.ఖ) సినిమా విడుదలకు సిద్ధమైంది. విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా జరిగిన ప్రమోషన్లలో ఈ ఇద్దరు సెలబ్రిటీలు తమ బ్రేకప్స్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారాయి.


కృతి శెట్టి మాట్లాడుతూ... తనకు గతంలో ఒకసారి బ్రేకప్ జరిగిందని వెల్లడించింది. ఈ విషయం తన తల్లికి కూడా తెలుసని, ప్రస్తుతం మాత్రం తాను సింగిల్‌గా ఉన్నానని స్పష్టం చేసింది. అలాగే సోషల్ మీడియాలో తనపై నెగిటివిటీ ప్రచారం చేసే వారిని ఏమాత్రం ఆలోచించకుండా వెంటనే బ్లాక్ చేస్తానని ఆమె క్లారిటీ ఇచ్చింది.

ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ... తన లైఫ్ లో ఒకటి కాదు, చాలా బ్రేకప్స్ జరిగాయని నవ్వుతూ చెప్పాడు. అవతలి వాళ్లే తనను బ్లాక్ చేశారని నిజాయతీగా ఒప్పుకున్నాడు. కాలేజీ రోజుల్లో అమ్మాయిల మెసేజ్‌లకు తాను చాట్ జీపీటీ కంటే వేగంగా రిప్లై ఇచ్చేవాడినని, అంతలా కష్టపడినా చివరకు సింగిల్‌గానే మిగిలిపోయానని సరదాగా వ్యాఖ్యానించాడు.



# 'రాకా'గా అల్లు అర్జున్..

## ఫస్ట్ లుక్‌తో ఫ్యాన్స్‌కు బర్త్ డే ట్రీట్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే కానుక లభించింది. ఆయన, ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రానికి 'రాకా' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ మేరకు విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఇప్పటివరకు ఉన్న ఊహాగానాలకు తెరదించుతూ, చిత్ర యూనిట్ అధికారికంగా ఈ ప్రకటన చేసింది. ఈ పోస్టర్‌లో అల్లు అర్జున్ గతంలో ఎన్నడూ కనపడని అనూహ్యమైన రూపంలో దర్శనమిచ్చారు. గుండుతో, ఒంటిపై ప్రత్యేకమైన గుర్తులు, చెవిపోగులతో భిన్నంగా కనిపిస్తున్నారు. ఓ క్రూర మృగం లాంటి చేయి ఆయన ముఖాన్ని కప్పి ఉంచడం సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. ఇది ఒక వింత జంతువు లేదా హైబ్రిడ్ జీవిని పోలి ఉండటంతో కథపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెట్‌తో పాన్ వరల్డ్ చిత్రంగా దీన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. హాలీవుడ్ స్థాయి సాంకేతిక నిపుణులు విజువల్ ఎఫెక్ట్స్ కోసం పనిచేయనున్నారని సమాచారం. ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన దీపికా పదుకొణే కథానాయికగా నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరితో పాటు రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్, రమ్యకృష్ణ వంటి భారీ తారాగణం కూడా భాగం కానున్నారని వార్తలు వస్తున్నాయి. ఇక 'రాకా' అనే పదానికి రాక్షస శక్తి లేదా క్రూరత్వం అనే అర్థాలు ఉండటంతో, బన్నీ నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపిస్తారా? లేక ఇది ఏదైనా సోషియో-ఫాంటసీ కథాంశమా? అని అభిమానులు, నెటిజన్లు అంచనాలు వేస్తున్నారు. దర్శకుడు అట్లీ చివరి నిమిషం వరకు టైటిల్‌ను గోప్యంగా ఉంచి, నేరుగా పుట్టినరోజున ప్రకటించడంతో ఈ ప్రాజెక్ట్‌పై హైప్ మరింత పెరిగింది.

# నేను అంత తక్కువ వాడినా అనిపించింది

## : హీరో శర్వానంద్ ఆవేదన

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ తన కెరీర్‌లో ఎదురైన అత్యంత కష్టమైన దశ గురించి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. షూటింగ్ సమయంలో జరిగిన ప్రమాదం, ఆ తర్వాత ఎదుర్కొన్న ఒంటరితనం తనను ఎంతగానో కలిచివేసిందని ఆయన వెల్లడించారు.

'జాను' సినిమా షూటింగ్ సమయంలో థాయ్‌లాండ్‌లో స్కైడైవింగ్ శిక్షణ తీసుకుంటుండగా శర్వానంద్‌కు ఘోర ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆయన భుజం ఎముక విరిగిపోయింది. దీని కోసం అత్యంత క్లిష్టమైన సర్జరీ చేయించుకోవాల్సి వచ్చింది. దీని గురించి శర్వానంద్ మాట్లాడుతూ... సినిమా కోసం ప్రాణాలకు తెగించి సాహసం చేసినా, పరిశ్రమలో గానీ, బయట గానీ ఎవరూ పెద్దగా పట్టించుకోకపోవడం తనను బాధించిందని శర్వానంద్ అన్నారు. "పెద్ద హీరోలకు చిన్న దెబ్బ తగిలినా సోషల్ మీడియాలో రచ్చ జరుగుతుంది. కానీ నేను అంత పెద్ద సర్జరీ చేయించుకున్నా ఎవరూ స్పందించలేదు. నేను ఇండస్ట్రీలో అంత తక్కువ వాడినా అనిపించింది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో ఎదురైన పరిస్థితి తనను మానసికంగా కుంగదీసిందని, తన కష్టానికి తగిన గుర్తింపు లభించలేదనే బాధ ఇప్పటికీ ఉండిపోయిందని పేర్కొన్నారు. శర్వానంద్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆయన పడిన కష్టాన్ని గుర్తించిన నెటిజన్లు, అభిమానులు శర్వానంద్‌కు మద్దతుగా నిలుస్తున్నారు.


# నాని కెరీర్‌లోనే ఫాస్టెస్ట్ హిట్..

# ఆయా షేర్ హిస్టరీ!

నేచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా సినిమా ది ప్యారడైజ్ మరోసారి ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ ఆయా షేర్ రిలీజైన కొద్ది రోజుల్లోనే అద్భుతమైన రికార్డును సొంతం చేసుకుంది. ఈ పాట 100 మిలియన్ వ్యూస్‌ను అత్యంత వేగంగా చేరుకోవడం ద్వారా నాని కెరీర్‌లో కొత్త మైలురాయిగా నిలిచింది.


గతంలో నాని సినిమాలకు వచ్చిన సాంగ్స్ కంటే ఈ సాంగ్ అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించడం విశేషం. మాస్ లో పెరిగిన నాని ఇమేజ్ ఈ సాంగ్ లో నాని కనిపించిన రగ్గడ్ అవతార్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. జడల్ అనే పాత్రలో ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఎనర్జిటిక్ డాన్స్ మూమెంట్స్ అభిమానులను మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి. సోషల్ మీడియాలో ఈ పాటకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే, నాని మాస్ ఇమేజ్ మరింతగా బలపడిందని స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా యూత్ లో ఈ సాంగ్ భారీగా వైరల్ అవుతూ రీల్స్ రూపంలో ట్రెండ్ అవుతోంది.

సక్సెస్ ఫార్ములాగా నాని- అనిరుధ్ కాంబో మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ మరోసారి ఈ సాంగ్ తో తన మ్యాజిక్‌ను చూపించారు. గతంలో అతను అందించిన హిట్ సాంగ్స్ సరసన ఆయా షేర్ కూడా నిలిచిపోయేలా ఉంది. ఈ సాంగ్ బీట్, ఎనర్జీ, మరియు మాస్ ఫీలింగ్ ప్రేక్షకులను థియేటర్లలో ఉర్రూతలూగించేలా ఉండబోతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. నాని- అనిరుధ్ కాంబినేషన్ లో ఇప్పటికే పలు హిట్ సాంగ్స్ రాగా, ఇప్పుడు మరోసారి ఈ కాంబినేషన్ సక్సెస్ ఫార్ములాగా మారిందని ఆయా షేర్ సాంగ్ ప్రూవ్ చేసింది




# వాటికి దూరంగా ఉండండి

## : యువతకు రజనీకాంత్ కీలక సూచన



సూపర్‌స్టార్ రజనీకాంత్ యువతను ఉద్దేశించి అత్యంత కీలకమైన, భావోద్వేగపూరితమైన సందేశాన్ని ఇచ్చారు. సినిమాల్లోని సాహసాలను చూసి నిజ జీవితంలో ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన హితవు పలికారు. ప్రస్తుత కాలంలో యువత తప్పుడు మార్గాల్లో వెళ్లడంపై రజనీ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డ్రగ్స్, మద్యం వంటి భయంకరమైన వ్యసనాలకు బానిసలైతే తమ జీవితాలే కాకుండా, వారిని నమ్ముకున్న తల్లిదండ్రుల జీవితాలు కూడా నాశనమవుతాయని హెచ్చరించారు. "క్రమశిక్షణ లేని జీవితం నరకంతో సమానం" అని ఆయన స్పష్టం చేశారు.

సినిమాల్లో హీరోలు చేసే స్టంట్లు చూసి స్ఫూర్తి పొంది రోడ్లపై బైక్ రేసింగ్‌లు చేయడం ప్రాణాపాయమని, అటువంటి పనులకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశలో చదువుపైనే పూర్తి నిబద్ధతతో ఉండాలని, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. అలవాట్లు సరిగ్గా లేని స్నేహితులకు దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యతని గుర్తుచేశారు. తన సినిమాల గురించి మాట్లాడుతూ... అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జైలర్ 2' షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. అలాగే సిబి చక్రవర్తి దర్శకత్వంలో, కమల్ హాసన్ నిర్మాణంలో రాబోతున్న 'తలైవర్ 173' ప్రాజెక్ట్ విశేషాలను కూడా పంచుకున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861